నేటి దినపత్రిక
# సూర్య
17 వ వసంతంలోకి
వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా
మంగళవారం 31 అక్టోబర్ 2023 : పేజీలు 11

# అర్జీల పరిష్కారంలో అలసత్వం వద్దు

## - కలెక్టర్ గిరీష పి.ఎస్

**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:** జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీల పరిష్కారంలో ఎట్టి పరిస్థితిలో అలసత్వం వహించకుండా సత్వరం పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ గిరీష పి.ఎస్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్లోని స్పందన హాలు నందు ప్రజా ఫిర్యాదుల స్వీకరణ జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కలెక్టరు తోపాటు డిఆర్వో సత్యనారాయణ, కలెక్టరేట్ ఎస్డిసి పి శ్రీలేఖ ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ అర్జీదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు అర్జీలను తప్పని సరిగా పరిష్కరించాలని ఆదేశించారు. పెండింగ్ దరఖాస్తులు, బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్.. లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. అనంతరం అర్జీదారులనుండి వారు అర్జీలను స్వీకరించారు. ఈ స్పందన కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అర్జీలకు సత్వర పరిష్కారం అందాలి

## - కలెక్టర్ వి.విజయ్ రామరాజు



**కడప బ్యూరో, మేజర్న్యూస్:** కడప, ప్రతి సోమవారం "స్పందన" కార్యక్రమంతో పాటు.. మండల స్థాయిలో నిర్వహిస్తున్న "జగనన్నకు చెబుదాం" అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలని జేసీ, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్లోని స్పందన హాలు నందు ప్రజా ఫిర్యాదుల స్వీకరణ "స్పందన" కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు తోపాటు జేసీ జి.గణేష్ కుమార్, అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డిఆర్వో గంగాధర్ గౌడ్, డిప్యూటీ కలెక్టర్ ప్రత్యూష హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత మిగతా 2లో

# దళితుల జోలికొస్తే సహించేది లేదు

**-దళితులపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి.....**

**-నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తీసుకోవాలి**

**-డీఎస్పీ మహబూబ్ బాషా ఆర్డిఓ కోదండరామిరెడ్డిలను ఆదేశించిన ఎస్సీ కమిషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్**

**-దళితులపై దాడి ఘటనపై ఎస్సీ కమిషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్**



**అన్నమయ్య ప్రతినిధి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా సుండుపల్లె మండలం మడితాడు గ్రామపంచాయతీ దళిత కుటుంబానికి చెందిన చిన్నప్ప పై రాయవరం గ్రామంలోని పవన్ అతని అనుచరులు చేసిన దాడి విషయంపై ఆంధ్రప్రదేశ్ ఎస్సీ కమిషన్ ఆగ్రహం వ్యక్తం చేసింది.ఈ సందర్భంగా బాధితులను ఎస్సీ కమిషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్ పరామర్శించారు. ఆయన జరిగిన సంఘటనను వివరిస్తూ ఈనెల 27వ తేదీన రావడం చెందిన కొందరు మడితాడు గ్రామానికి చెందిన ట్రాక్టర్ ద్వారా మట్టిని తోలుకుంటూ జీవనాధారం సాగిస్తున్న చిన్నప్పకు ఇసుక తోలవలసిందిగా అడిగారని, దానికి అనుమతులు లేనిదే తాను ఇసుక తోలులేనని చిన్నప్ప చెప్పారని, కానీ విషయాన్ని తప్పుగా అర్థం చేసుకున్న రాయవరం గ్రామానికి చెందిన పవన్ చిన్నప్ప కు ఫోన్ చేసి నా గ్రామంలో ఇసుక తోలేందుకు నీకు ఎంత ధైర్యం వచ్చింది అని కులం పేరుతో దుర్భాషలాడుతూ నువ్వు ఎక్కడుంటే అక్కడ వస్తాను అని చెప్పారని, తాను ప్రస్తుతం గుట్టకిందరాచపల్లిలో ఉన్నానని చిన్నప్ప చెప్పగా సుమారు 9 ద్విచక్ర వాహనాలలో వచ్చి దాడి చేశారని, దాడిని అడ్డుకోబోయిన 65 సంవత్సరాల పెద్ద చిన్నప్ప అనే వ్యక్తిని కూడా దారుణంగా కొట్టారని ఇప్పుడు చిన్నప్ప లేవలేని స్థితిలో ఉన్నారని, మాపై దాడి జరిగింది అని పోలీస్ స్టేషన్కు వెళ్లి కేసు పెట్టాలని చూడగా, స్టేషన్ అధికారి రామకృష్ణారెడ్డి రక్తం కారుతున్న పెద్ద చిన్నప్పను ఆసుపత్రికి కూడా తీసుకొని పోకుండా, నిర్ధాక్షణ్యంగా వ్యవహరించారని, పైగా బాధితులపై చేయి చేసుకున్నారని, ఇంత అన్యాయంగా వ్యవహరించిన పోలీసు అధికారులపై చర్యలు తీసుకోవాలని డి.ఎస్.పి మహబూబ్ బాషాను ఎస్సీ కమిషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్ మిగతా 2లో

# కాంగ్రెస్‌లో ముస్లిం మైనార్టీ నేతలకు తీవ్ర అన్యాయం



రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీ కనుమరుగైపోయిందన్నది ఎంత సత్యమో..రాష్ట్రంలోని ముస్లిం మైనార్టీ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ లో సైనికుల్లా పనిచేస్తూ పార్టీ బలోపేతమే లక్ష్యంగా కృషి చేస్తున్నారన్నది అంతే సత్యం.రాష్ట్రంలోని 26 జిల్లాలలో, జిల్లా, సిటీ కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవుల నియామకాల జాబితా ఒక్కసారి పరిశీలిస్తే మైనార్టీలకు తీవ్ర అన్యాయం జరిగిందని చెప్పక తప్పదు.కాంగ్రెస్ పార్టీలో ముస్లిం మైనార్టీలకు పెద్దపీట వేస్తాం అని చెప్పిన ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు జనాభా ప్రాతిపదికన పార్టీ పదవుల పంపకం సరిగ్గా జరగలేదని, రాష్ట్రంలో 15% ఉన్న ముస్లింమైనార్టీల నుంచి ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఒక సామాజిక వర్గానికి ప్రోత్సహిస్తూ ముస్లిం మైనారిటీలకు నిరుత్సాహానికి గురి చేస్తున్నారని పలువురు మైనార్టీ నేతలు ఆవేదనకు గురయ్యారన్నది అందరికీ తెలిసిందే.ఇలా ఎందుకు జరిగింది? అని ఒక్కసారి ఆలోచిస్తే.. బిజెపి మాతృసంస్థ ఆర్ఎస్ఎస్ భావాలున్న నాయకులు ఎవరైనా అంతకుముందే కాంగ్రెస్‌లో ప్రవేశించి ఉన్నారా?వారు ఉండి బిజెపి కనుసన్నల్లో పనిచేస్తున్నారా? లేదా కాంగ్రెస్ పార్టీని అనగతొక్కడానికి వైసిపి, టిడిపి, కోవర్టు పార్టీలో ఉండి ఒక పథకం ప్రకారం ఇలాచేస్తున్నారా? అని అనుమానం వ్యక్తం అవుతుంది. బలహీన పడిన కాంగ్రెస్, కరోనా కష్టకాలంలో ఎన్నికష్టనష్టాలు ఎదురైనా, ఆకలి దప్పికలకు గురి కావలసి వచ్చిన, పార్టీ లోనే ఉంటూ నిబద్ధత, క్రమశిక్షణతో,నీతిగా, నిజాయితీగా, కష్టపడుతూ ముందుకు సాగిపోతున్న నిజమైన మైనార్టీ నాయకులకు పార్టీ నుండి దూరం చేయుటకు ఇది ఒక పథకమా? లేదా ఇంకేమైనా చిదంబర రహస్యమున్నదా?అర్థం కావడం లేదు.డిసిసి పదవుల్లో మైనార్టీల పట్లఇంతగా విపక్ష చూపితే ఎలా? కాంగ్రెస్ పార్టీ గతంలో చేసిన తప్పులను తిరిగిమళ్లీ తప్పు చేస్తున్నదని కొంత మంది కాంగ్రెస్ పార్టీ అభిమానులు అనుకుంటున్నారు.రాష్ట్ర అధిష్టానం ఏదైనా నిర్ణయం తీసుకనేముందే ఒకటికి పది సార్లు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి. ఇష్టానుసారంగా వ్యవహరిస్తే పార్టీ బలోపేతం కాదు కదా పతనమే. అని ఆ పార్టీ అగ్రనాయకులు అర్థంచేసుకోక పోవడం బాధాకరమని నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలు చెప్పున్నారు. గతఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి రాష్ట్ర వ్యాప్తంగా నాలుగు లక్షల ఓట్లు రాగా అందులో 3 లక్షల ఓట్లు ముస్లిం మైనార్టీలు వేసినవే. వారికి కాంగ్రెస్‌లో ఎంతప్రాధాన్యత ఇస్తేపార్టీకి అంత మహాబలం అని రాష్ట్రనాయకులు అర్థం చేసుకోలేకపోతున్నారని ఆ పార్టీలోనే ముస్లిం మైనార్టీ గొంతుకలు బలంగా వినిపిస్తున్నాయి. మన పక్క రాష్ట్రం కర్ణాటక ఎన్నికల్లో 80 శాతం ముస్లిం ఓట్లు సాధించి నేడు కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది అంటే.. దానికి కారణం మైనార్టీలే అని ఏపీ పిసిసి అధిష్టానం తెలుసుకోవాల్సినఅవసరం ఉంది. కర్ణాటకలో 27 జిల్లాలకు గాను 6 మంది ముస్లిం నేతలకు మొన్న జరిగిన కర్ణాటక సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలిచే చోట 14 మంది ముస్లిం లకు ఎమ్మెల్యే గా పోటీ చేసే అవకాశం కల్పించి వారి గెలుపుకు అన్ని విధాలుగా సహకారం అందించి ఏకంగా 14 మందిని గెలిపించుకునే 3 మంత్రి పదవులు మిగతా 2లో



# విద్యారంగా అభ్యున్నతికి కృషి చేస్తాం

**పోరుమామిళ్ల మేజర్ న్యూస్:**ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వలన బలహీనపడుతున్న ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తామని నూతన ఎస్టీయు మండలశాఖ అధ్యక్షుడు కె.పుల్లయ్య, ప్రధాన కార్యదర్శి ఎ.జయరామిరెడ్డి, ఆర్థిక కార్యదర్శి బి. భాషలు తెలిపారు. ఆదివారం పోరుమామిళ్లలో జరిగిన వార్షిక కౌన్సిల్ సమావేశంలో వీరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షుడు పి.రమణా రెడ్డి తెలిపారు.ఎంతో ప్రాధాన్యత కలిగిన విద్యారంగంలో సంస్కరణలు చేపట్టే టపుడు ఆచితూచి అడుగేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వ మెప్పుకోసం అమలు చేస్తున్న విలీన ప్రక్రియ కారణంగా ప్రాథమిక విద్యారంగం ప్రమాదపుటంచుల్లో ఉందని చెబుతున్నావినేనాథుడేకరువయ్యాడన్నారు.గ్రామాలలోని ఇళ్ల మధ్యలో ఉన్న బడిని మూసేసి ఎక్కడో ఒక కిలోమీటరు దూరంలోని ఉన్నత పాఠశాలలకు వెళ్లమంటే,పిల్లల భద్రతపై ఆనుమానాలతో తల్లిదండ్రులు ఇళ్లవద్దకు వచ్చే ప్రైవేట్ స్కూల్ వ్యాన్లు ఎక్కిస్తున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచించి విలీన ప్రక్రియను ఉపసంహరించుకోవాలన్నారు.



# దివ్యాంగులకు దుప్పట్లు పంపిణీ



**పులివెందుల మేజర్ న్యూస్:**మధ్యతరగతి రైతు కుటుంబానికి చెందిన బలపనూరు కొత్తపల్లె నివాసి పెద్దిరెడ్డి , జయభారతి దంపతులు, తమకున్న దాంట్లోనే కొంతమొత్తం అవయవాలు లేని వికలాంగులకు బ్లాంకెట్స్, గృహోపకరణాల రూపంలో వితరణ అందించి, చేయూతనివ్వడం హర్షణీయమని, తాము పేదకుటుంబంనుండి వచ్చినప్పటికీ, అంగవైకల్యంతో బాధపడుతున్న నిరుపేద వికలాంగులకు సహాయసహకారాలు అందించడం అభినందనీయమని, వారిని ఆదర్శంగా తీసుకొని ప్రముఖులు, సమాజంలోని అభాగ్యుల సేవకు పునరంకితం కావాలని వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్ర అధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని ముద్దనూరు రోడ్డులోని వికలాంగుల కార్యాలయంలో పెద్దిరెడ్డి సతీమణి జయభారతి మాతృమూర్తి స్వర్గీయ చప్పిడి సుభద్రమ్మ స్మారకార్థం ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో, వారి కుటుంబసభ్యులు 30 మంది దివ్యాంగులకు దుప్పట్లు, గృహోపకరణాలు పంపిణీ చేశారు. సుభద్రమ్మ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని అందరూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం వికలాంగులకు చేయూతనిచ్చిన పెద్దిరెడ్డి దంపతులను వికలాంగుల నెట్ వర్క్ సభ్యులు దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్ర అధ్యక్షులు ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి, కార్యదర్శి ఆర్. వెంకటసుబ్బయ్య, అనిల్, బాలయ్య, వల్లి, ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# వైద్య శాఖ అధికారులతో సమీక్షకార్యక్రమం

**రాజంపేట ప్రతినిది మేజర్ న్యూస్ :**రాజంపేట సబ్ కలెక్టర్ కార్యాలయంలోరాజంపేట నియోజకవర్గ, రైల్వేకోడూరు నియోజకవర్గ మండలపరిషత్ అభివృద్ధి అధికారులు,మండల వైద్య శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించినలిలిరాజంపేట రెవిన్యూ డివిజన్ అధికారి, రామకృష్ణజిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులు రెడ్డి జిల్లా డిప్యూటీ వైద్యాధికారి చెన్న కేశవ ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ అకేపాటి అమర్ నాథ్ రెడ్డి మాట్లాడుతూ నవంబర్ 5వ తేదీన మెగా ఆర్థో శిబిరం నిర్వహిస్తున్నామని పెద్ద పెద్ద హాస్పిటల్ డాక్టర్స్ వచ్చి చికిత్స అందిస్తారని ఎక్సరే వంటి సదుపాయాలతో పాటు అవసరమైతే శస్త్ర చికిత్స కూడా అందిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో 11 మండలాల డెవలప్మెంట్ ఆఫీసర్స్, మండల వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.



# దళితుల జోలికొస్తే సహించేది లేదు



**(మొదటి పేజీ తరువాయి)**ఆదేశించారు. అదేవిధంగా రాయవరం మిట్టమీద పల్లె దళితులకు చెందిన దారి ఆక్రమణ విషయంలో కూడా ఎస్సీ కమిషన్ చైర్మన్ ఆర్డిఓ, తాసిల్దార్ ఎంపీడీవోలను ప్రశ్నించారు. దళితుల ఇళ్లకు దారిని అడ్డగించడం నేరమని అధికారులు ఏం చేస్తున్నారంటే ఆగ్రహం వ్యక్తం చేశారు. దళితుల ఇళ్లకు దారిని ఆక్రమించిన సదరు వ్యక్తులపై కేసులు నమోదు చేయాలని, గోడను తొలగించాలని ఆర్డీవోని ఆదేశించారు. ఈ ఘటనలపై డిఎస్పి మహబూబ్ భాషా స్పందిస్తూ ఘటనపై తనకు సమాచారం ఆలస్యంగా అందిందని, ఈ విషయంలో నిర్లక్ష్యం వహించి కేసును తప్పుదోవ పట్టించిన అధికారులపై శాఖా పరమైన చర్యలు తప్పకుండా తీసుకుంటామని తెలిపారు. రాయవరం దళితుల ఇళ్లకు దారి ఆక్రమణ విషయంపై ఆర్డీవో స్పందిస్తూ ఎస్సీ కమిషన్ ఆదేశాలను తప్పక పాటిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మండల అధికారులు ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# సకాలంలో అర్జీదారుల సమస్యలు పరిష్కరించండి

## -ప్రత్యేకాధికారి ఓబులేసు నందన్

**దువ్వూరు, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారార్థం ఏర్పాటు చేసిన "స్పందన" కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీదారుల సమస్యలను సకాలంలో పరిష్కరించాలని మండలంలోని అన్నిశాఖల అధికారులకు మండల ప్రత్యేకాధికారి ఓబులేసు నందన్ పేర్కొన్నారు. సోమవారం స్పందన కార్యక్రమం నందు ప్రజా ఫిర్యాదుల స్వీకరణ "స్పందన" కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల ప్రత్యేక అధికారి ఓబులేసు నందన్, ముండ తహసిల్దార్ రమాకుమారి, మండల అభివృద్ధి అధికారి అన్నపురెడ్డి జగదీశ్వర్ రెడ్డి హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు, క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణచేసి, పరిష్కరించాల న్నారు. అలాగే మండలంలోని జగనన్న కాలనీలలో పక్కా గృహాలను పూర్తి చేయించాలని సచివాల ఇంజనీర్ అసిస్టెంట్లకు సూచించారు. మండలంలోని గర్భవతులకు గుర్తించి కష్టతరమైన వారిని గుర్తించి అధికారులకు తెలియజేయాలని సచివాలయ మహిళా పోలీసులకు సూచించారు. కార్యక్రమంలో మండలంలోని సచివాలయ ఇంజనీర్ అసిస్టెంట్లు, సచివాలయం మహిళా పోలీసులు పాల్గొన్నారు.





# ఆప్కాస్ స్టేట్ డైరెక్టర్‌కి సన్మానం

**పోరుమామిళ్ళ, మేజర్‌న్యూస్:** బద్వేలు పోరుమామిళ్ల ఐఎంఏ బ్రాంచ్ ఆధ్వర్యంలో ఆప్కాస్ స్టేట్ డైరెక్టర్ డాక్టర్ కళ్యాణ చక్రవర్తికి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎంఏ సభ్యులు మాట్లాడుతూ ఈ ప్రాంత డాక్టరు కు ఈ పదవి రావడం ఎంతో ఆనందకరమని, మీరు వైద్య రంగంలో ఉన్న ఔట్సోర్సింగ్ పోస్టులను నిరుద్యోగులకు ఉద్యోగ భద్రతను కల్పిస్తారని కోరుతున్నామన్నారు. డాక్టర్ కళ్యాణ చక్రవర్తి మాట్లాడుతూ ఔట్సోర్సింగ్ నందు గల ఖాళీలను వెంటనే భర్తీ చేయమని ముఖ్యమంత్రికి కోరుతానని తెలియజేశారు. బద్వేల్ పబ్లిక్ స్కూల్ చైర్మన్ డాక్టర్ క్రాంతి డాక్టర్ మీనాక్షి వాసుదేవరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి డాక్టర్ కార్తీక్ బాలకృష్ణారెడ్డి లిల్లీ పుష్ప, పద్మావతమ్మ, మృదుల, డాక్టర్ దివ్య మరియు డాక్టర్స్ అందరూ పాల్గొన్నారు

# అర్జీలకు సత్వర పరిష్కారం అందాలి

**(మొదటి పేజీ తరువాయి)**గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలని సూచిస్తూ.. అనంతరం అర్జీదారుల నుండి వారు అర్జీలను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో సిపివో వెంకట రావు, ఆర్ డబ్ల్యూఎస్ ఎస్ఈ వీరన్న, జిల్లా వ్యవసాయ అధికారి జేడీ నాగేశ్వరరావు, డిఆర్డీఏ పీడి ఆనంద్ నాయక్, పంచాయతీరాజ్ ఎస్ఈ శ్రీనివాస రెడ్డి, హౌసింగ్, డ్వామా, ఐసిడిఎస్ పీడిలు కృష్ణయ్య, బిసి సంక్షేమ శాఖ అధికారి బ్రహ్మయ్య, డిఎమ్ హెచ్ ఓ డా. నాగరాజు, జిజిహెచ్ సూపరింటెండెంట్ డా.రమాదేవి, ఎల్డిఎం దుర్గా ప్రసాద్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తీవ్ర అన్యాయం

**(మొదటి పేజీ తరువాయి)**ఒకరికి శాసన సభాపతి గా అవకాశం ఇచ్చి కర్ణాటక ముస్లిం కు సహకరించింది రుణం తీర్చుకుంది...డిసిసి అధ్యక్ష పదవులను కేటాయించింది ఆ రాష్ట్రం 15% ముస్లిం మైనార్టీలు ఉన్నఆంధ్రప్రదేశ్‌లోని హిందూపురం, కర్నూలు, నెల్లూరు, గుంటూరు, రాజంపేట, కడప, నంద్యాల ఇంకా కొన్ని జిల్లాలలో గెలుపు నిర్ణయించే స్థాయిలో ఉన్న మైనార్టీలకు ప్రాధాన్యత ఇవ్వకపోవడం వెనక ఉన్న కారణాలు ఏమిటో ఎవరికి అర్థం కావడం లేదు. కాంగ్రెస్ లో అంతఅయోమయంగా ఉంది.దమాషా ప్రకారం ముస్లిం మైనార్టీలకు 3 డీసీసీ పదవులు ఇవ్వాల్సి ఉండగా కేవలం ఒకే ఒక్క డిసిసి కేటాయించింది. అదేవిధంగా 3 పిసిసి ఉపాధ్యాక్ష పెదవులు ముస్లిం నాయకులకు కేటాయించాలి. కానీ ఒక్కరికి మాత్రమే ఆ పదవి ఇచ్చారు.కనీసం ముగ్గురికి లేదా ఇద్దరికీ అయినా డీసీసీ ప్రెసిడెంట్లు, పిసిసి వైస్ ప్రెసిడెంట్లు ఇవ్వకపోవడం తో కొంతమంది మైనార్టీ నేతలు రాష్ట్ర అధిష్టానంపైమండిపడుతున్నారు.కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో పాదయాత్రతో ఇప్పుడిప్పుడే దేశంలో పుంజుకుంటున్న ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీలో మైనార్టీలకు అధిక ప్రాధాన్యత ఇవ్వవలసిన రాష్ట్ర నాయకులు ముస్లింలకు అణగ తొక్కుతున్నారన్న అనుమానం వ్యక్తం అవుతుంది. 72 సంవత్సరాలుగా కాంగ్రెస్ ను మోస్తున్న ముస్లిం మైనార్టీలకు కష్టకాలంలో వాడుకొని అధికారం వచ్చేటప్పుడు కరివేపాకు కంటే హీనంగా పక్కన పెట్టడం అన్యాయం అంటూ ముస్లిం మైనార్టీ శ్రేణులు గొంతుచించుకుంటున్న రాష్ట్రఅధిష్టానానికివినిపించకపోవడం, వినిపించినాపట్టించుకోకపోవడం, పార్టీల్లో ప్రశ్నించే వారికి రాష్ట్ర నాయకులు సరైన సమాధానం ఇవ్వకుండా వారికి పదవులు నుంచి తొలగించడం బాధాకరం. కాంగ్రెస్ కమిటీ పదవుల పంపకంలో పార్టీకి కొండంత అండగా ఉన్న మైనార్టీలకు పార్టీ క్యాడర్లు కేటాయింపులో తీవ్ర అన్యాయం జరిగిందని ముస్లిం మైనార్టీల ఆవేదన. జీరో శాతం ఓటు బ్యాంకు వ్యక్తుల కు పట్టం కట్టారని, జనాభా ప్రాతిపదికన పదవులు దక్కలేదని,ప్రాథమిక సభ్యత్వం లేని వారికి పిసిసి పెద్దలు పదవులు కట్టపెట్టారని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. కష్టపడే నాయకులకు, కార్యకర్తలకు పార్టీలోతగిన ప్రాధాన్యతకల్పించాల్సిన అవసరముంది.ముస్లింలకు క్యాడర్ల కేటాయింపులో పిసిసి అధిష్టానం మరోక్కసారి ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**-ఎస్.జైనుల్లా ఆబెద్దీన్ భాష,**
**ఫ్రీ లాన్స్ జర్నలిస్ట్**

# రక్షణ కల్పించండి



**కడప సిటీ మేజర్ న్యూస్:** తమ పొలాన్ని ఆక్రమించుకోవడమే కాకుండా తమను చంపేందుకు ప్రయత్నిస్తున్న అక్బర్ బాష బారి నుంచి తమకు రక్షణ కల్పించి తగిన న్యాయం చేయాలని బాధితులు చెన్నూరు వలి కోరారు. సోమవారం కడప నగరంలోని వైఎస్సార్ మెమోరియల్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. దువ్వూరు మండలం ఎర్రబల్లి గ్రామం వద్ద ఉన్న పొలం తగాదా విషయంలో తమపట్ల దౌర్జన్యంగా ప్రవర్తించడమే కాకుండా కోర్టు ఆదేశాలను సైతం దిక్కరించడం జరుగుతోందన్నారు. అక్బర్ బాషతోపాటు ఆయన సోదరులు, కొంతమంది బంధువులు తమ పొలాన్ని కబ్జా చేసుకుంటే అడిగిన తమను చంపేందుకు సైతం ప్రయత్నించారన్నారు. వీరి దెబ్బకు భయపడి గతంలో చాలామంది గ్రామాన్ని సైతం వదిలి వెళ్లిపోయా రన్నారు. గతంలో ఎలాంటి ఆస్తులు లేని వారు ప్రస్తుతం 60-70 ఎకరాలకు యజమానుల య్యార న్నారు. అన్ని రాజకీయపార్టీలతో వారికి సంబంధాలు ఉన్న కారణంగా వారి ఆగడాలకు అద్దు అదుపు లేకుండా పోతోందన్నారు. కోర్టులు, పోలీసులను సైతం బెదిరింపులకు పాల్పడటం జరుగుతోందన్నారు. తమకు తగిన న్యాయం చేయాలని కోరుతూ మీడియాను ఆశ్రయించామన్నారు. ఈ సమావేశంలో బాధితుడు చెన్నూరు వలీతోపాటు ఇతర బాదితులు పాల్గొన్నారు.

## డిసిసి బ్యాంక్ సిబ్బంది సమగ్ర ప్రతిజ్ఞ



**దువ్వూరు, మేజర్ న్యూస్:** అక్టోబర్ 30 నుండి నవంబర్ 6 వరకూ విజిలెన్స్ అవేర్నెస్ వీక్‌గా సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ దేశవ్యాప్తంగా జరుపుతోంది. అందులో భాగంగా సోమవారం దువ్వూరు డీసీసీ బ్యాంకు ఆఫీసులో ఉదయం 11 గంటలకు సమగ్రత ప్రతిజ్ఞ బ్యాంక్ ఉద్యోగస్తుల అందరితో చేయించడం జరిగింది. ఈ సందర్భంగా బాంక్ మేనేజర్ రవీంద్రారెడ్డి అసిస్టెంట్ మేనేజర్ దానమ్మ మాట్లాడుతూ అవినీతి అనేది సమాజాన్ని కాన్సర్ లా పట్టి పీడుస్తుంది అని, దీని నిర్మూలనకు ప్రతి పౌరుడు కృషి చేయాలని పిలుపునిచ్చారు. . కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ పీవీఎస్ మోహన్, పిఏసీఎస్ సీఈఓ రామ్మోహన్ డిసిస్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రాన్స్పోర్ట్ డ్రైవర్లు కి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు



**ఓబులువారిపల్లి, మేజర్ న్యూస్ :** సోమవారం మంగపేట ఏ యం డీ సి నందు మంగపేట మరియు బయటి ట్రాన్స్పోర్ట్ డ్రైవర్లు రోడ్ ఆక్సిడెంట్స్ గురించి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఇందులో రాజంపేట డీయస్‌పి శ్రీచైతన్య, కోడూరు సిఐ మదుసూదన్ రెడ్డి, ఏ యండీసిపిఒ ఓబులవారి పల్లి యస్ఐ శ్రీకాంత్ రెడ్డి పాల్గొనడం జరిగింది.

## జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం



**పులివెందుల మేజర్ న్యూస్:** పులివెందుల పట్టణం లో జగనన్న ఆరోగ్య సురక్ష ప్రోగ్రాం నగరిగుట్ట, బాకరపురం అర్బన్ హెల్త్ సెంటర్స్ నందు జరిగిన వాటిలో బాకరపురం-357, నగరిగుట్ట-324 మంది కి పరీక్షలు చేసి వారికి మందులు ఇవ్వటం జరిగినది. ఈ కార్యక్రమములో చైర్మన్ డా వి వరప్రసాద్,వైస్ చైర్మన్ వైఎస్ మనోహర్ రెడ్డి ,హఫీజుల్లాహ్, రాష్ట్ర సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డి, మునిసిపల్ వార్డ్ కౌన్సిలర్లు, కమిషనర్ నరసింహ రెడ్డి మరియు ఇందులో వివిధ రకాల జబ్బులకు సంబంధించిన డాక్టర్‌లు,ఆశ వర్కర్లు, సిబ్బంది, మునిసిపల్ సిబ్బంది,సచివాలయ సిబ్బంది,వార్డు వాలంటీర్లు పాల్గొనడం జరిగింది.

## టపాసుల విక్రేతలపై అధికారుల అలసత్వం




**చిట్వేలి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం మండల కేంద్రం లోని స్టేట్ బ్యాంకు దగ్గరలో పంచాయితీ ఆఫీస్ ఎదురుగా మెయిన్ రోడ్డు ఇళ్ల మధ్యన సూచిక బోర్డు ఏర్పాటు చేసుకొని ఇక్కడ టపాసులు అమ్మబడును అని అమ్మకాలు జరుగుతుంటే వీటి పైన చర్యలు తీసుకోవలసిన సంబంధిత అధికారులు, పనితీరుపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి జననివాసాల మధ్య ఇలా టపాసులు అమ్మకం జరుగుతుందని సూచిక బోర్డులు ఏర్పాటు చేయడం న్యాయమా అని ప్రజలు చర్చించుకుంటున్నారుఏదైనా ప్రమాదం జరిగినట్లయితే తరువాత బాధ్యత ఎవరు వహిస్తారు అర్థం కాదు ప్రభుత్వం శాశ్విత దుకాణం మంజూరు చేయడం ఒక ఎత్తైతే తను చెప్పిందే వేదం చేసిందే నిజం అన్న తీరుగా వ్యవహారం ఉంది గరుగుపల్లికి పోయే రోడ్డు ప్రక్కన శాశ్విత టపాసులు దుకాణం మంజూరు చేసిన విషయం పాఠకులకు విధితమే కానీ ఇలా పబ్లిక్ గా జననివాసాల మధ్య సూచిక బోర్డు పై సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారు వేచి చూడాలి

## సచివాలయంలో జన్మదిన వేడుకలు

**వేంపల్లె మేజర్ న్యూస్:** స్థానిక 7 వ సచివాలయంలో సర్పంచ్ ఆర్.శ్రీనివాసులు జన్మదిన వేడుకలు నిర్వహించారు. సోమవారం ఆ సచివాలయంలో కన్వీనర్లు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధుల మధ్య కేక్ కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం సర్పంచ్ ఆర్.శ్రీనివాసులు కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కార్యదర్శి వెంకటప్రసాద్, కన్వీనర్లు ముత్యాల రమేష్ బాబు, చిలకలప్రసాద్, వార్డు సభ్యులు ముత్యాల ఆంజనేయులు, పోలేపల్లి గణేష్, మండల ఎస్సీ కన్వీనర్ కమతం రాజా, నాయకులు సుధాకర్, ప్రభుదాస్, పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కూలడానికి సిద్ధంగా భారీ వృక్షం పట్టించుకోని అధికారులు

**చిట్వేలి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం మండల కేంద్రానికి దగ్గరలో ఉన్న అంబేద్కర్ సర్కిల్ పాత చర్చికి దగ్గరలో భారీ వృక్షము యండి పోయి కూలడానికి సిద్ధంగా ఉంది ఈ ప్రాంతంలో నిత్యము జనసంచారం ఉంటారు రోబోవు వర్షాకాలంలో ఈ చెట్టు ఎలా నేలకొరిగినా భారీ ప్రమాదము సంభవిస్తుందని స్థానికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు అనేకసార్లు అధికారులు దృష్టికి తీసుకుపోయినప్పటికీ స్పందన లేకపోవడం ఆశ్చర్యకరం పత్రికలలో వార్తలు వస్తున్నప్పటికీ సమస్యను సమస్యగా చూడడం లేదని సమస్య పరిష్కారంలో చోరవలేదునవ్విపోదురు గాక నాకేంటి అన్న చందాన ఉందని స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా ఎండిపోయిన వృక్షాన్ని తొలగించడానికి ఎంత కాలం పడుతుందో రాబోవు ప్రమాదమును ఎవరు నివారిస్తారో అర్థం కాక చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు తీవ్ర భయాందోళన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా రోడ్ల భవనాల శాఖ వారు పంచాయతీ శాఖ వారు తక్షణమే స్పందించి భారీ వృక్షాన్ని తొలగిస్తారని ప్రజలు ఆశిస్తున్నారు



## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



**పులివెందుల మేజర్ న్యూస్:** ప్రజా సంక్షేమం కోసమే గడపగడప మన ప్రభుత్వం కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా సోమవారం ముందుగా సరస్వతి విద్యా మందిరం పైభాగాన ఉన్న నగరగుట్టవాసులు వైఎస్ మనోహర్ రెడ్డి, వార్డ్ కౌన్సిలర్ గండికోట రాజేశ్వరికి కి మరియు చైర్మన్ వరప్రసాద్ ఏపీ సిబిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డి ,లకు అపూర్వ ఘనస్వాగతాన్ని పలికారు. వాటిలో భాగంగా వైయస్ మనోహర్ రెడ్డి ప్రజల వద్దకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఏమేరకు అందుతున్నాయా ఇంకాను ఎవరైనా అర్హత కలిగి ఉండి సంక్షేమ పథకాలు అందకపోతే తమ దృష్టికి తీసుకురావాలని, వార్డ్ ప్రజలకు తెలియజేశారు. అంతేకాకుండా రానున్న రోజుల్లో ప్రతి ఒక్కరు జగన్మోహన్ రెడ్డికి, మరియు ఎంపీ అవినాష్ రెడ్డికి మద్దతు ఇవ్వాల్సినటువంటి అవసరం ఎంతైనా ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు కార్యకర్తలు సచివాలయ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

## దోమల వల్ల అప్రమత్తంగా ఉండాలి

### -మలేరియా సబ్ యూనిట్ అధికారి సుబ్బరాయుడు



**సిద్దవటం మేజర్ న్యూస్:** దోమల వల్ల అప్రమత్తంగా ఉండాలని లేదంటే దానివల్ల జ్వరాలు వచ్చే ప్రమాదం ఉందని మలేరియా సబ్యూనిట్ అధికారి ఐ. సుబ్బరాయుడు తెలిపారు. సిద్దవటం మండలం లోని టక్కోలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం జాతీయ కీటక జనిత వ్యాధుల నియంత్రణ కార్యక్రమంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ నివాస గృహాల చుట్టూ మురికి నీటి గుంతలు లేకుండా చూసుకోవాలన్నారు. దానివల్ల దోమ లార్వా ఉత్పత్తి చెంది దోమలు పెరిగే అవకాశం ఉందన్నారు. రాత్రి వేళల్లో దోమల నివారణకై పుల్ వస్త్రాలను ధరించాలని, దోమతెరలు వాడాలన్నారు. వేప పొగను వేసుకుంటే దోమలను నివారించవచ్చునన్నారు. పూల మొక్కల కుండీల్లో నీరు నిల్వ లేకుండా చూడాలన్నారు. అలాగే తాగి పడేసిన కొబ్బరి బొండాన్ని రెండు బాగాలు చేయాలన్నారు. దీంతో దోమలను అరికట్ట వచ్చునన్నారు. డెంగ్యూ లక్షణాల నిర్ధారణ కోసం వైద్య శాలలకు వెళ్లి పరీక్షలు చేయించుకోవాలని మలేరియా అధికారి సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పి.కొత్తపల్లి పిహెచ్సీ వైద్య సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రియుడితో కలసి భర్తను హత్య చేసిన భార్య..

### - కుట్టు చప్పుడు కాకుండా స్వగ్రామానికి ఆటోలో తరలించిన నిందితులు..

### - సమాచారం అందుకుని కూపి లాగడంతో హత్య కేసు వ్యవహారం వెలుగులోకి....

**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :** ప్రియుడుతో కలిసి కట్టుకున్న భర్తను అతి కిరాతకంగా హత్య చేసిన భార్య భూతం సోమవారం మదనపల్లిలో వెలుగు చూసింది. తీవ్ర కలకలం రేపిన ఘటనకు సంబంధించి మదనపల్లి ఒకటో పట్టణ పోలీసులు మృతుని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కలకడ మండలం సింగినోడ్డి పల్లికి చెందిన దాదినాయిని రఘునాథ్ కుమారుడు శివ (33) మదనపల్లి పట్టణం నీరు గట్టు వారి పల్లెలోని రామిరెడ్డి లేఔట్ లో అద్దె ఇంట్లో ఉంటూ కూలి పనులు చేస్తూ భార్య రమణమ్మ తన ముగ్గురు పిల్లలను పోషించుకుంటున్నాడు. ఈ క్రమంలో శివ పచ్చని సంసారంలో భార్య రవణమ్మ వివాహేతర సంబంధం చిచ్చు రేపింది. స్థానికంగా ఉన్న యువకుడితో అక్రమ సంబంధం కొనసాగిస్తున్న రవణమ్మ భర్త అడ్డు తొలగించుకోవడానికి పథకం వేసింది. ప్రియుడితో కలిసి ఉండడం సోమవారం ఉదయం చూసిన శివ భార్యతో గొడవ పెట్టుకున్నాడు. గొడవ తార స్థాయికి చేరడంతో భార్య ఆమె ప్రియుడు కలిపి శివను దారుణంగా కొట్టి హతమార్చారు. అనంతరం గుర్తు చప్పుడు కాకుండా ఆటోలో మృతిని స్వగ్రామమైన కలకడ మండలం సింగననుడి పల్లికి తరలించారు. మృతుడి తల్లిదండ్రులు కుమారుడి శివ పై ఉన్న రక్త గాయాలు చూసి అనుమానంతో పోలీసులకు సమాచారం అందించారు. స్పందించిన మదనపల్లి ఒకటవ పట్టణ సీఐ మహబూబ్ బాషా సిబ్బందితో వెళ్లి మృతదేహాన్ని పరిశీలించి పోస్టుమార్టం కోసం మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. శివ భార్యను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. కేసు దర్యాప్తులో ఉందని పోలీసులు తెలిపారు.



### భార్య చేతిలో హత్యకు గురైన శివ

మదనపల్లె నీరుగట్టువారిపల్లి రామిరెడ్డి లేఅవుట్లో కాపురం వుండే యువకుడు శివ(33)ను అతని భార్య ప్రియుడితో కలసి హత్యచేసిందని పోలీసులు నిర్ధారణకు వచ్చారు. సోమవారం ఉదయం మృతదేహాన్ని గుట్టుచప్పుడు కాకుండా కలకడ మండలం సింగనొడ్డుపల్లెకు భార్య రవణమ్మ తీసుకెళ్లింది. కుటుంబీకులు మృతునిపై రక్తగాయాలుచూసి సీఐ మహబూబ్ బాషాకు చెప్పడంతో అయన ఘటన స్థలకివెళ్లి హత్యకుగల కారణాలపై ఆరా తీశారు. కేసుదర్యాప్తులో ఉందని తెలిపారు.

## అన్నమయ్య డ్యాం బాధితులను ఆదుకోండి

**రాయచోటి, మేజర్ న్యూస్:**అన్నమయ్య డ్యాం బాధితులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని టీటీడీ పాలక మండలి మాజీ సభ్యులు, రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకుడు ప్రసాద్ బాబు డిమాండ్ చేశారు. డ్యాం బాధితులకు మద్దతు తెలుపుతూ జనసేన పార్టీ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అన్నమయ్య జలాశయం కొట్టుకుపోయి ప్రాణ, ఆస్తి నష్టం జరిగి రెండేళ్లు కావస్తున్న ప్రభుత్వం ఎలాంటి సదుపాయాలు కల్పించకపోవడం చాలా బాధాకరమని అన్నారు.నష్టం జరిగిన బాధితులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని కోరుతూ జనసేన ఆధ్వర్యంలో నిరసన తెలుపుతున్న నాయకులకు ఆయన సంఘీభావాన్ని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రమేష్ రెడ్డి ,మాజీ ఎమ్మెల్సీ బత్యాల చెంగలరాయుడు, కోడూరు నరసింహా ప్రసాద్, జనసేన నాయకులు తాతంశెట్టి నాగేంద్ర,అతికారి దినేష్, మణి జనసేన వీర మహిళ రెడ్డి రాణి,టీడీపీ నాయకులు,సుగవాసి శ్రీనివాసులు,మన్నేరు రామాంజనేయులు,బడిశెట్టి రవి,బండకింద మనోహర్,సహదేవా,జనార్ధన్ తదితరులు పాల్గొని సంఘీభావం తెలిపారు.

## చమర్తి, ఎద్దులతో భేటీ



**నందలూరు మేజర్ న్యూస్:** రాజంపేట పార్లమెంటరీ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు మాజీ ఆర్టీసీ రీజినల్ చైర్మన్ ఎద్దుల సుబ్బరాయుడుతో నందలూరులో సోమవారం భేటీ అయ్యారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో జరుగుతున్న అరాచక పాలన, చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు, రాబోవు ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ విజయానికి, జనసేన పార్టీతో కలిసి ముందుకు సాగాలని నిర్ణయించారు. అనంతరం ఎద్దుల సుబ్బరాయుడు ను, రాజంపేట మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎద్దుల విజయ సాగర్ ను శాలవాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి సమ్మెట శివప్రసాద్, తెలుగు యువత నాయకులు తోట శివశంకర్. తద్ధితరులు పాల్గొన్నారు.

## కంప పొదల్లో అంగన్వాడి పాల ప్యాకెట్లు..



**కలసపాడు మేజర్ న్యూస్ :** మరి ఎక్కడో కాదు బి కోడూరు మండలం మరాటిపల్లి సమీపంలో మన ప్రభుత్వం ఎంతో, ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వైయస్సార్ సంపూర్ణ పోషణ లో భాగంగా అంగడి వాడి కేంద్రాల ద్వారా పాల ప్యాకెట్లను పిల్లలకు గర్భిణీలకు సరఫరా చేస్తుంది.. బి కోడూరు మండలం మరాఠి పల్లి గ్రామ సమీపంలో ముళ్ల పొదల్లో సుమారుగా 80 ప్యాకెట్లు పైగా కంపచెట్లలో దర్శనమిచ్చాయి.. అంగడి వాడి సెంటర్ లపై పరివేక్షణ లేదని కమిషన్ల వరకే పరిమితంగా అధికారులు ఉంటున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు ఈ విషయంపై అధికారులు ఏ చర్య తీసుకుంటారో వేచి చూడాల్సిందే. అని ప్రజలు ఒకరిని ఒకరు గుసగుసలాడుతున్నారు.

## ఫిర్యాదులపై సత్వరం స్పందించాలి : ఎస్.పి.




**కడప బ్యూరో, మేజర్‌న్యూస్:**కడప జిల్లాలో బాధితులు పోలీసు శాఖకు ఇచ్చే ఫిర్యాదుల పట్ల సత్వరం స్పందించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ సిద్దార్ధ్ కౌశల్ ఐ.పి.ఎస్., పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం నగరంలోని జిల్లా పోలీసు కార్యాలయంలోని పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ ఐ.పి.ఎస్. 'స్పందన' కార్యక్రమంలో బాధితులతో స్వయంగా ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. 'స్పందన' ఫిర్యాదులకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, నిర్ణీత సమయంలో వాటిని పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు.

## మదనపల్లి సబ్ కలెక్టర్ ఆఫీసులోనే విషం తాగి ఆత్మహత్యకు యత్నించిన అర్జీదారుడు..

**మదనపల్లి క్రైమ్ మేజర్ న్యూస్ :**మదనపల్లి సబ్ కలెక్టర్ కు అర్జీ ఇస్తే స్పందించి న్యాయం చేయలేదని ఓ బాధితుడు సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలోనే విషం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. తీవ్ర కలకలం రేపిన ఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి.. అన్నమయ్య జిల్లా మదనపల్లి నియోజక వర్గంలోని రామసముద్రం ఆంజనేయ స్వామి కాలనీలో కాపురం ఉంటున్న తలారి నాగప్ప కుమారుడు తలారి శ్రీరాములు (54) గత 15 ఏళ్లుగా ఇంటి స్థలం కోసం తహసీల్దార్ కు, సబ్ కలెక్టర్ కు, జిల్లా కలెక్టర్ కు అర్జీలు ఇచ్చిన ఇంటి స్థలం ఇవ్వకపోవడంతో మనస్థాపం చెందాడు. ఉన్న స్థలాన్ని ఇతరులు ఆక్రమించుకుని తను ఉంటున్న గుడిసెను ఇటీవల కూల్చి వేయడంతో తీవ్ర మనస్థాపం చెందాడు. సుమారు 6 పదుల వయసు దాటుతున్న తనకు జానడు ఇంటి స్థలం పట్టా రాకపోవడంతో చివరిసారిగా మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయం లో జరిగిన జగన్ అన్న స్పందన కార్యక్రమానికి సోమవారం హాజరయ్యాడు. మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలోని ఆర్డీవోకు స్పందనలో అర్జీ ఇచ్చాడు. ఆర్డీవో శ్రీరాములు కు న్యాయం చేయకపోవడంతో తిరిగి తిరిగి ఓపిక నశించి, తీవ్ర మనస్థాపంతో జీవితం పై విరక్తితో సబ్ కలెక్టర్ ఆఫీసులోనే బాధితుడు శ్రీరాములు



ముందుగానే తన వెంట తెచ్చుకున్న విషం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఆఫీసు సిబ్బంది గుర్తించి బాధితుని వెంటనే మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించగా ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు శ్రీరాములకు మెరుగైన వైద్యంచికిత్సలు అందించడంతో ప్రాణాపాయం తప్పి కోలుకుంటున్నాడు.

## అన్నమయ్య డ్యాం బాధితుల కోసం కలెక్టరేట్ వద్ద రిలే నిరహార దీక్ష



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** అన్నమయ్య ప్రాజెక్ట్ వరద భాధితులకు తోడుగా జనసేన పార్టీ పిలుపు మేర ఎన్నాళ్ళు-ఎన్నేళ్ళు-ఈ కన్నీళ్ళు కార్యక్రమం రాజంపేట జనసేన యువ నాయకుడు అతికారి దినేష్ అధ్యక్షతన రాయచోటి జిల్లా కలెక్టర్ కార్యాలయం దగ్గర ఒక్కరోజు రిలే నిరహార దీక్ష చేపట్టారు.ఈ సందర్భంగా అతికారి దినేష్ అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీష్ వినతిపత్రం అందించడం జరిగింది.అతికారి దినేష్ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ అన్నమయ్య జలాశయం కొట్టుకుపోయి ప్రాణ,ఆస్తి నష్టం జరిగి దాదాపు 40 మంది వరకు మరణించారని,వేలాది పశువులు చనిపోయాయని ఈ సంఘటన జరిగి రేపు నెల 19 వ తేదికి దాదాపు రెండేళ్లు పూర్తి అయ్యి మూడవ సంవత్సరం పడుతుందని భూములలో ఇసుక మేటలు ఏర్పడి భూములు కొల్పాయారని ఎవరి భూములు ఎక్కడ అని తెలియని పరిస్థితి ఏర్పడిందని సర్వే చేస్తామని చెప్తున్నారు తప్ప ఇంతవరకు చేయించలేదని ప్రభుత్వం ఎలాంటి సదుపాయాలు కల్పించకపోవడం దుర్మార్గ మన్నారు. నష్టం జరిగిన బాధితులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని అన్న మయ్య ప్రాజెక్టు వరద భాధితులను గాలికి వదిలేసిన విషయాన్ని ప్రజల దృష్టికి తీసుకెళ్లడమే ఈ సభ ఉద్దేశమన్నారు.చలనం లేని ఈ వైసీపీ ప్రభుత్వానికి కళ్ళు తెరిపించే కార్యక్రమమే ఎన్నాళ్ళు-ఎన్నేళ్ళు-ఈ కన్నీళ్ళు అని జనసేన నాయకుడు అతికారి దినేష్ తెలియజేశారు. కార్యక్రమంలో గుగ్గిళ్ళ నాగర్జన,కొట్టే మణేమ్మ,యెద్దల విజయ సాగర్,కొట్టే శ్రీహరి,రెడ్డి రాణి,సిద్ధవటం సర్పంచ్ ప్రతినిధి ఓబుళయ్య, ఉప సర్పంచ్ హిదాయతుల్లా,పోలిశెట్టి శ్రీనివాసులు, మోడెమ్ నాగరాజు,ముని స్వామి,భాబి,మౌలాన,జగన్మోన్ రెడ్డి తదితరులు పాల్గోన్నారు.

## ఇళ్ల నిర్మాణాలలో వేగం పెంచాలి : అధికారుల సమీక్షలో ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి



**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:** ఇళ్ల నిర్మాణాలలో వేగం పెంచాలని ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి అధికారులును ఆదేశించారు . సోమవారం రాయచోటి పట్టణంలోని తన కార్యాలయంలో మున్సిపల్ ఛైర్మెన్ ఫయాజ్ బాష తో కలసిగృహ నిర్మాణ, మున్సిపల్ శాఖల అధికారులతో రాయచోటి నియోజక వర్గ వ్యాప్తంగా జరుగుచున్న వైఎస్ఆర్ జగనన్న కాలనీలు, ఇతర హౌసింగ్ నిర్మాణాలపై సుదీర్ఘంగా శ్రీకాంత్ రెడ్డి సమీక్షించారు. సమీక్షలో శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా పేదలకు పక్కా గృహాల నిర్మాణాలును కల్పిస్తోందన్నారు. నియోజక వర్గంలో మొత్తం మంజూరైన గృహాలు:19,476,పూర్తి అయినవి:5978,రూఫ్ లెవెల్:1393,ఆర్ సి:1107,బేస్ మెంట్ లెవల్:6205,నాన్ స్టార్టెడ్:1947, బి బి ఎల్:2846 లుగా ఉన్నాయన్నారు.నియోజక వర్గ వ్యాప్తంగా సుమారు 4 వేల గృహాల నిర్మాణాలు ఇప్పటికీ ప్రారంభం కాలేదన్నారు.మున్సిపాలిటీ పరిధిలో 1000,మిగిలిన మండలాలలో 3 వేలు నిర్మాణాలు నవంబర్ చివరి కల్లా ప్రారంభం కావాలని అధికారులు ను ఆయన ఆదేశించారు.మండలాల వారీగా, లే ఔట్ల వారీగా ఇళ్ల నిర్మాణాల స్థితిగతులపై సమీక్ష.నియోజక వర్గ పరిధిలోని అన్ని మండలాల వారీగా, లే ఔట్ల వారీగా ఇళ్ల నిర్మాణాల స్థితిగతులపై సమీక్ష నిర్వహించారు.జిల్లాలోనే గాలివీడు మండలం మంచి పొగ్రెస్ లో ఉండడం హర్షదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి సాంబశివయ్య, ఈఈ పూల చంద్రశేఖర్, మున్సిపల్ కమీషనర్ గంగా ప్రసాద్, అన్ని మండలాల హౌసింగ్ ఏఈ లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంలో నిరంతరం ఆదాయం వచ్చే మోడల్

**లింగాల మేజర్ న్యూస్ :** లింగాల మండలం పరిధిలోని లింగాల గ్రామంలో శోభ రాణి ఐ సీ ర్ పి 25 సెంట్లు లో ఎటిఎం మోడల్ ను బీజామృతం తో విత్తన శుద్ధి చేసి ఘనజీవమృతం వేసి 22 రకాలు వెరైటీ విత్తనాలు పెట్టించడం జరిగింది.వాటిలో విత్తనాలు బెండ,గోరుచిక్కుడు,అలసంద,,చిక్కుడు,బీన్స్,కాకరబీర, ఇలా అన్ని 22 రకాలు విత్తనాలు పెట్టించడం జరిగింది. మాస్టర్ ట్రైనర్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఈ మాడల్ యొక్క ముఖ్య ఉద్దేశం 15 రోజుల నుండి ఆకుకూరలతో ఆదాయాన్ని పొందవచ్చని రైతుకు నిరంతర ఆదాయం రావడం వల్ల ఎనీ టైం రైతు డబ్బులు వస్తాయి అని అన్నారు.మాస్టర్ట్రైనర్ భాస్కర్ రెడ్డి, ఏ,నరసింహారెడ్డి, యూనిట్ ఇంచార్జ్ కృష్ణయ్య, జయనాయక్, శోభారాణి, గంగా భవాని, రమణయ్య, రవి, యశోద,చంద్రకళ పాల్గొన్నారు.

## ప్రయాణికులకు సురక్షితంగా గమ్యాన్ని చేర్చండి

**పీలేరు మేజర్ న్యూస్:** పీలేరు బస్టాండ్ ఆవరణంలో ప్రయాణికులకు రాత్రి సమయంలో ఆటో అందుబాటులో ఉండే విధంగా బిస్మిల్లా ఆటో రాష్ట్ర యూనియన్ అధ్యక్షుడు బోదేషావలి సమక్షంలో పీలేరు సీఐ మోహన్ రెడ్డి అధ్యక్షతన ఐదు ఆటోలకు సోమవారం అనుమతి కల్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాత్రి సమయంలో ఆర్టిసి బస్టాండ్ కు వచ్చే ప్రయాణికులకు వారి గమ్యాలకు చేరడానికి చుట్టుపక్కల పల్లెల ప్రాంతాలకు తీసుకెళ్లడానికి సురక్షితంగా ప్రయాణికులు భద్రతను దృష్టిలో ఉంచుకుని ఐదు ఆటోలకు అనుమతి కల్పించారు.

## భక్తిశ్రద్ధలతో హజరత్ మహబూబ్ సుభాని ఉరుసు వేడుకలు

**ములకలచెరువు,మేజర్ న్యూస్:** ములకలచెరువు మండల కేంద్రంలో హజరత్ మహబూబ్ సుభాని ఉరుసు 15 వ సంవత్సర ఉరుసు ఉత్సవాలు దర్గా కమిటీ అధ్యక్షులు అగ్రహారం కాలేశా ఆధ్వర్యంలో 28వ తేదీన దీపోత్సవం,29న భక్తిశ్రద్ధలతో గందోత్సవం అనంతరం అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.30వ తేదీ సోమవారం




ఉరుసు,ఖవాలీ పోటీలు అంగరంగ వైభవంగా జాతీయ రహదారిపై ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ఎస్సై గాయత్రి సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు.

## నూతన కార్యవర్గం ఎన్నిక





**కలసపాడు మేజర్ న్యూస్:** రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టీయు) కలసపాడు మండలశాఖ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షులు పి.రమణారెడ్డి తెలిపారు. ఆదివారం పోరుమామిళ్లలోని ఎస్టియు భవన్ నందు నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో మండల శాఖ నూతన అధ్యక్షునిగా చిన్నపురెడ్డి వెంకట రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బి.ఎన్.వి.ప్రసాద్, ఆర్థిక కార్యదర్శిగా కె. బాల చెన్నయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అదేవిధంగా ఉపాధ్యక్షులుగా కమాల్, సలోమి సత్యవతి, జోగారావు, వీర నారాయణరెడ్డి,నాగిరెడ్డి కార్యదర్శులుగా పీర్ భాష, వీరారెడ్డి,రవి క్రీస్తు దారి, మస్తాన్, బేబీ సరోజ, శ్రీనివాసులు, విజయలక్ష్మి, రామచంద్రారెడ్డి, జిల్లా కౌన్సిలర్లుగా సత్యనారాయణ, శేఖర్ బాబు, శివారెడ్డి,వినోద్, బాలరాజు నాయక్, సత్యనారాయణ, శ్రీనివాసులు తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడమైనది అని తెలిపారు.

## రైలు కిందపడి చేనేత కార్మికుడు ఆత్మహత్య..



**మదనపల్లి, మేజర్‌న్యూస్:** అన్నమయ్య జిల్లా మదనపల్లి మండలంలోని సిటిఎం రైల్వే స్టేషన్ కు కూత వేటు దూరంలో రైలు కిందపడి చేనేత కార్మికుడు ఆత్మహత్య చేసుకుని మృతిచెందడం తీవ్ర కలకలం రేపుతోంది. కదిరికి చెందిన ఓయువకుడు మదనపల్లిలోని నీరుగట్టువారిపల్లెలో గత కొంతకాలంగా చేతి మగ్గాలు నేస్తూ కాలం వెలదీస్తున్నాడు. ఈ నేపథ్యంలో ఏం జరిగిందో ఏమో..సోమవారం మధ్యాహ్నం మదనపల్లి మండలంలోని సిటిఎం గ్రామం రైల్వే స్టేషన్ కు పడమర బాగాన ఉన్న సమీపంలో రైల్వే ట్రాక్ పై రైలు కిందపడి బలవన్మరణం చెందినట్లు ఘటన స్థలాన్ని బట్టి తెలుస్తోంది.. కదిరి రైల్వే ఎస్సై రహీం, హెడ్ కానిస్టేబుల్ భాష కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## తాహసిల్దార్ ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష



**ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ :** మండలంలోని కామనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని సోములవారి పల్లె మూడవ సచివాలయం పరిధి లోనిపెన్నానగర్ఏరియాప్రజలకుఉర్దూ ప్రాథమికోన్నత పాఠశాల వద్ద మండల తాహసిల్దార్ నజీర్ అహ్మద్ ఆధ్వర్యంలో జరిగిన "జగనన్న ఆరోగ్య సురక్ష" వైద్య శిబిరంలో పాల్గొన్న జిల్లా అడిషనల్ డీ.యం.అండ్. హెచ్ ఓ డా. రవిబాబు మాట్లాడుతూ సామాన్య ప్రజలకు వైద్యం అందుబాటు లో ఉండా లన్నదే ప్రభుత్వ ఉద్దేశం అని పేర్కొన్నారు. వైద్య శిబిరం లో 541 మంది ప్రజలకు వివిధ రకాల ఆరోగ్య సమస్య లకు డా. హనీఫ్ బాబ డా.శ్రీకాంత్ డా.జరీనా డా.హుసేన్ భాష ,కంటి వైద్యులు తేజ కార్య క్రమం లో సేవలను అందించారు .మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఐసీడీయస్ వారు పోషకాహార కౌంటర్ ను ఏర్పాటుచేసితక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు గలఆహార పదార్థాల ను ప్రదర్శించారు. మండలస్పెషల్ఆఫీసర్సురేష్‌రెడ్డి ( మెప్మా)పంచాయతీ కార్యదర్శి హరినాథ్ నాజీర్ హుస్సేన్ నూర్ అహ్మద్ వీఆర్వో సూహాషిణి డీ.పీ.యం.ఓ శంకరయ్య శ్రీను సుబ్బరాయుడు సీహెచ్ఓ క్రిష్ణమ్మ సూపర్ వైజర్ బి.ఏ.వర ప్రసాద్,, ఐసీడీయస్ సూపర్ వైజర్ ఈశ్వరి ఆరోగ్య సిబ్బంది శ్రీధర్ నీనా రేచల్ అరుణ నరసింహ సుబ్బయ్య ఆరోగ్య మిత్ర కెజియా. డీఈఓ దేవరాజ్ ప్రసన్న, ఆరోగ్య సిబ్బంది చంద్రశేఖర్ లక్ష్మినారాయణ. శ్రీనివాస్ ఆషా కార్యకర్త లు, వాసీ రహమతున్నీసా ఖాజాబీ పుష్పలత కరుణ చంచమ్మ సాలమ్మ శ్రదేవి అనూరాధ అంగన్ వాడీ కార్యకర్త లు గీతా నూర్జహాన్ సువార్తమ్మ మహిళా పోలీసు రజియా సుల్తానా,వాలంటీర్లు ప్రజలు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కూచిపూడిలో గురుకుల విద్యార్థినికి అవార్డు



**లక్కిరెడ్డిపల్లి మేజర్‌న్యూస్ :** లక్కిరెడ్డిపల్లి లోని అంబేద్కర్ గురుకుల పాఠశాల లో చదువుతున్న ఉమా దుర్గావతి విద్యార్థిని రాష్ట్ర స్థాయికూచిపూడి నృత్య ప్రదర్శనలో ఉత్తమ ప్రతిభ కనబరిచి శివ నంది అవార్డు అంద ుకున్నారని ప్రిన్సిపల్ విజయ తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 15వ తేదీన శ్రీకాళహస్తిలో జరిగిన నృత్య ప్రదర్శనలో ఉత్తమ ప్రదర్శన కనబరిచి అవార్డు అందు కున్నారని తెలిపారు. అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ పుష్ప గుచ్చాలు ఇచ్చిఅభినందనలుతెలిపారని అన్నారు. అలాగేఇదే పాఠ శాల నుండి విద్యార్థినిలు అండర్ 19 లెవెల్ లో జరిగిన కబడ్డీ, కోకో,రగ్బీ,హ్యాండ్ బాల్ క్రీడలకు భార్గవి, సుస్మిత, మహి,స్నేహ,లక్ష్మీ తేజ, పల్లవి దివ్యాలు ఎంపి కయ్యారని తెలిపారు. అలాగే పదిమంది విద్యార్థులు నృత్యం, సాం స్కృతం, క్రీడలు పోటీల లోపాల్గొని విజయం సాధిం చారని ఆమెతెలిపారు. అనం తరం ఉపాధ్యాయులు విద్యార్థినిని అభినం దించారు.ఈ కార్యక్రమంలో పిఈటి అంజలి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఢిల్లీలోని విజయ్ చౌక్ పవిత్ర కలశంలో బి.కొత్తకోట మట్టి సమర్పణ...

– ఈ బృహత్తర కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ ఎ.ఆర్.సురేష్...



**బి.కొత్తకోట,మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లె నియోజక వర్గం,బి.కొత్తకోట నుండి సేకరించిన మేరా దేశ్, మేరా మట్టి అమృత కలశాన్ని డాక్టర్.ఏ.ఆర్.సురేష్ వాటిని డిల్లీ తీసుకువెళ్ళారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు అమరవీరుల స్మారకస్థూపం ఏర్పాటు చేయడానికి దేశవ్యాప్తంగా మట్టిని సేకరించి వాటిని కలశాలలో నింపి పవిత్రంగా డిల్లీ తీసుకుని వెళ్ళారు.ఇందులో భాగంగా డాక్టర్ ఏ.ఆర్.సురేష్‌కు బి.కొత్తకోట బాధ్యతలు అప్పగించారు.సోమవారం బి.కొత్తకోట నుండి సేకరించిన మట్టి కలశంలోని పవిత్ర మట్టిని డిల్లీ విజయ్ చౌక్ లోని పెద్ద కలశంలో డాక్టర్ ఏ.ఆర్.సురేష్ చేతుల మీదుగా సమర్పించారు.ఈ డాక్టర్ ఏ.ఆర్.సురేష్ మాట్లాడుతూ దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన అమరవీరుల స్మారకస్థూప నిర్మాణానికి దేశంలో అన్ని ప్రాంతాల నుండి మట్టిని సేకరించి వాటిని డిల్లీకి ప్రత్యేక రైలు ద్వారా చేర్చడం జరిగిందని వివరించారు.ఈ మట్టితో స్మారక చిహ్నం నిర్మాణానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదుగా నిర్మాణానికి భూమి పూజ చేయడం జరుగుతుందని తెలిపారు. కలశాలు తీసుకుని వెళ్లిన వాలంటీర్లుకు దేశ ప్రదానమంత్రి ప్రత్యేక అభినందనలు తెలిపారని మదనపల్లె నుండి యూత్ కరాటే అండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ వ్యవస్థాపకులు,క్లబ్ నెహ్రూ యు వకేంద్రం వాలంటీర్ డాక్టర్ ఏ.ఆర్.సురేష్ సంతోషం వ్యక్తం చేశారు.ఇంతటి గొప్ప అవకాశం కల్పించిన నెహ్రూ యువ కేంద్రం కడప జిల్లా అధికారి మణికంఠకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## నాడు నీరు-మీరు : నేడు బీరు-బారు



**ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ :** మానవ నిర్మిత కరువు, నీటికొరతను అధిగమించడానికి తెలుగు దేశం ప్రభుత్వ హయాంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రిగా చంద్రబాబునాయుడు జల సంరక్షణ మిషన్ ద్వారా అత్యంత ప్రతిష్టాత్మకంగా నీరు–మీరు కార్యక్రమం చేపట్టి వర్షపునీటి పరిరక్షణ, పేదరిక నిర్మూలన కోసం ఆర్థిక వనరులను సమీకరించి అన్నదాత రైతన్నల కోసం పంటకాలువల పూడికతీత, ఇంకుడు కుంటలు ఏర్పాటుచేసి భూగర్భ జలమట్టాలను దాదాపు 6.34 మీటర్ల మేర పెంచి, నీటి యొక్క నాణ్యతను సంరక్షించి, వర్షాభావ పరిస్థితుల్లో కూడా పరీ వాహకప్రాంతాల్లో సహజనీటి వనరులు మెరుగు పరిస్తే, ఒక్కఛాన్స్ తో అధికారంలోకి వచ్చి, రైతుల బాగోగులు విస్మరించి, నీరందిం చాల్సిన చోట బీర్లు–బార్లు ఏర్పాటుచేసి, వ్యవసాయదారుల్ని రైతుకూలీలుగా మార్చిన వైఎస్.జగన్మోహనరెడ్డి నిరంకుశత్వాన్నిప్రశ్నించినచంద్రబాబు నాయుడుని అక్రమకేసులతో అరెస్ట్ చేసినందుకు నిరసనగా పట్టణ నందమూరి యువసేవాసమితి ఆధ్వర్యంలో వరుసగా51వరోజుమండల పరిధిలోని నక్కలదిన్నె గ్రామంలోని నీటి కుంట వద్ద చంద్రబాబు నాయుడు సంపూర్ణ ఆరోగ్యంతో నిర్దోషిగా తిరిగి రావాలని బాబు తోనే మేము అంటూ ప్ల కార్డుల(ప్రకటనా పత్రాలు)తో ఆయ నకు సంఘీభావం తెలిపిన యీ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ లీగల్ సెల్ రాష్ట్రప్రధాన కార్యదర్శి సి.గుర్రప్పయాదవ్, పట్టణ సిబిఎన్ ఆర్మీ ఇన్ఛార్జ్ సిజె.వెంకటసుబ్బయ్య, కడప పార్లమెంటరీ తెలుగుదేశంపార్టీ కార్యదర్శి సి.సిద్దయ్య, కడప పార్లమెంటరీ తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి కూనపురి రాము నాయుడు, కడప పార్లమెంటరీ ఎస్సీసెల్ కార్య నిర్వాహక కార్యదర్శి ఎమ్.మల్లికార్జున, నంద మూరి యువసేవాసమితి కార్యదర్శి ఎస్.సురేష్ కుమార్, నందమూరి యువసేవాసమితి అధ్యక్షుడు గోమేధికమ్ సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## శాంతిభద్రతలు పరిరక్షణ మా ప్రధమ సంకల్పం



సీఐ మధు

**తంబళ్లపల్లి, మేజర్ న్యూస్ :** ములకలచెరువు సర్కిల్ పరిధిలోని నాలుగు మండలాల పోలీస్ స్టేషన్ల పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణ మా ప్రధమ కర్తవమని ములకల చెరువు సర్కిల్ ఇన్స్పెక్టర్ మధు తెలిపారు. సోమవారం ఆయన తంబళ్లపల్లిమేజిస్ట్రేట్ ను గౌరవ పదంగా సందర్శించారు.అనంతరం తంబళ్లపల్లి పోలీస్ స్టేషన్ ను సందర్శించి స్టేషన్ రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మారుమూల గ్రామాలలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా ముందస్తుగా నివారణ చర్యలు చేపట్టినట్లు తెలిపారు . మారుమూల గ్రామాలలో స్థానికంగా గల మహిళా పోలీసుల సహకారంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన వెంటనే పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉండేలా సూచించినట్లు తెలిపారు . పాత నేరస్తుల కదలికలపై నిఘాపించి వారిలో సత్ప్రవర్తన కలిగి మంచి మార్గంలోనడిచేలాఅవగాహన చేస్తున్నట్లు తెలిపారు. సర్కిల్ పరిధిలోని నాలుగు పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీస్ సిబ్బంది రాత్రిపూట పల్లెనిద్ర కార్యక్రమాలు తో ప్రజలతో మమేకమై గ్రామ సీమల్లో ప్రశాంత వాతావరణం నెలకొల్పి నేర రహిత సమాజం కోసం ప్రతి పోలీసు శక్తి వంచన లేకుండాకృషిచేస్తామని హామీ ఇచ్చారు. ఆయన వెంట నాలుగు మండలాలఎస్సైలు లోకేష్ రెడ్డి, గాయత్రి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఎమ్మెల్యే



**వీరప్పనాయన పల్లి మేజర్ న్యూస్ :** వియన్ పల్లి మండలం పాయసంపల్లిలో 22లక్షలరూపాయలవ్యయంతోనూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని 22 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన ఆర్ బి కె భవనాన్ని రిబ్బన్‌కట్‌చేసిఎమ్మెల్యే పి రవీంద్రనాథ్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. వాటిలోభాగంగాసాంఘీకసంక్షేమశాఖఎస్సీ హాస్టల్ ను 30 లక్షల రూపాయల వ్యయంతమరమ్మత్తుపనులతో నిర్మించిన భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



## అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష సమావేశం

పాడ ఓఎస్‌డి అనిల్ కుమార్, రెడ్డి వైయస్ మనోహర్ రెడ్డి



**పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ :** పులివెందుల పురపాలక సంఘం పరిది నందు జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతి పై సంబంధిత కాంట్రాక్టర్లతోపాడఓఎస్‌డి అనిల్ కుమార్ రెడ్డి, మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డిలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి కాంట్రాక్టర్ వారు చేపట్టిన పనులను సకాలంలో పూర్తి చేయాలన్నారు.ప్రతి కాంట్రాక్టర్‌వారుచేపట్టినపనులనసకాలంలో పూర్తి చేయాలన్నారు. సంబంధిత అభివృద్ధి పనులను పూర్తి చేయుటకు ఏమైనా సాంకేతిక సమస్యలు వుంటే తమదృష్టికితేవాలన్నారు.ఈకార్యక్రమంలోమున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి,మునిసిపల్ వైస్ చైర్మన్ యస్ హాపీ జల్లా మునిసిపల్ ఇంజినీర్లు పబ్లిక్ హెల్త్ ఇంజినీర్లు కాన్ ట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## దేశభక్తి స్ఫూర్తి నింపేలా అమృత కలశాలతో కడప జిల్లా స్వచ్ఛంద సంస్థలు

**పులివెందుల మేజర్ న్యూస్ :** వైయస్సార్ జిల్లా నుంచి బయలుదేరిన అమృత కలశాలు ఆదివారం ఢిల్లీ చేరాయి. ఆజాదీకా అమృత మహోత్సవం కార్యక్రమంలో భాగంగా వైయస్సార్ జిల్లా నుంచి నెహ్రూ యువ కేంద్రం మరియు వివిధ స్వచ్ఛంద సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో మట్టి కలశాలని తీసుకొని శుక్రవారం కడప జిల్లా నోడల్ అధికారి మొమ్మెల రాజు సమక్షంలో సోమవారం ఢిల్లీ కేంద్రం లోని కుతుబ్మియార్ రాధాసాయామి సత్సంగ్ బీస్ నుండి రాజ్ భవన్ కర్తవ్య ఘాట్ కి అమృత్ కలశాను సమర్పించినట్లు కడప జిల్లా నోడల్ అధికారి రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయి నుండి పవిత్ర మట్టి, నవ ధాన్యాల అమృత కలశాలతో దేశ రాజధాని రావడం ఈ మహోత్సవ కార్యక్రమంలో పులివెందుల,కడప, కమలాపురం,పెండ్లిమర్రి, వేంపల్లి, వేముల, ఎర్రగుంట్ల స్వచ్ఛంద సంస్థ ల నిర్వాహకులు విజయ్ కుమార్, సుబ్బారావు, హేమంత్, రాఘవేంద్ర రెడ్డి తదితరులతో కలిసి అమృత కలశాలను ఢిల్లీకి తీసుకెళ్లడం తమకెంతో కడప జిల్లా యువతకి ఇది దేశభక్తి స్ఫూర్తినిస్తుందన్నారు.



# విద్యార్థులకు చదువుతో పాటు క్రమశిక్షణ ,నైతిక విలువలు పెంపొందించండి




**– విద్యార్థులకు చదువుతో పాటు సంస్కారం, జ్ఞానంతో పాటు లోకజ్ఞానం, భయం కన్నా భక్తి భావాలు మిన్నగా ఉండాలి**

**– జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి**

**కడప బ్యూరో మేజర్‌న్యూస్ :** ఫౌండేషన్ లిటరసీ ,న్యూమారసిలో భాగంగా మహిళా శిశు సంక్షేమ శాఖలో పనిచేస్తున్న చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్స్, సూపర్వైజర్లుకు ,ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ఆరు రోజులపాటు రెసిడెన్షియల్ శిక్షణ కార్యక్రమం గ్లోబల్ ఇంజనీరింగ్ కాలేజీ, కడప నందు సోమవారం నాడు లాంఛనంగా ప్రారంభించారు. ఈ శిక్షణ ప్రారంభ కార్యక్రమంకి జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి జిల్లా విద్యా శాఖ అధికారి ముఖ్య అతిదులుగా విచ్చేసి శిక్షణలో పాల్గొన్న జిల్లా స్థాయి రిసోర్స్ పర్సన్స్ ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ మూడు నుంచి ఎనిమిది సంవత్సరాల వయస్సు గల పిల్లలు అందరూ తప్పకుండా చదవడం, రాయడం, మరియు చతుర్విధ ప్రక్రియలను చేయగలిగేలా చేయడం ఈ శిక్షణ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం. కావున శిక్షణలో పాల్గొన్న ప్రతిఒక్కరూ కూడా ఈ శిక్షణ కార్యక్రమంను సద్వినియోగం చేసుకొని మీరు మండల స్థాయిలో జరిగే శిక్షణ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్‌కి మిగిలిన ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చి క్షేత్రస్థాయిలోఈకార్యక్రమంఅమలు అయ్యే విధంగా చేయాలి అని తెలియజేశారు. అదేవిధంగా విద్యార్థులకు చదువు తో పాటు సంస్కారం జ్ఞానం తో పాటు లోకజ్ఞానం పెంపొందించే దిశగా మరియు భయము కన్నా భక్తి భావాలు మిన్నగా ఉండే విధంగా విద్యాబోధన జరగాలని తద్వారా నైతిక విలువలు పెంపొందించి నిజ జీవితంలో ఉన్నత స్థానాలు చేరుకుంటారని ఆయన అన్నారు అదేవిధంగా ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు శిక్షణను పొంది నాణ్యమైన విద్యా బోధనకు కృషిచేయాలని ఆయన అన్నారు. జిల్లా విద్యా శాఖ అధికారి రాఘవ రెడ్డి మాట్లాడుతూ మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లలుఅందరూ కూడా చిన్నపిల్లలు కాబట్టి వారికి ఆటపాటలు, కృత్యాలు, కథల ద్వారా బోధన చేసినట్లయితే వాళ్ళు చక్కగా అవగాహనచేసుకునినేర్చుకో వడానికి వీలవుతుందని చెప్పడం జరిగింది. కృత్యాల ద్వారా ఎప్పుడైతే బోధన జరుగుతుందో పిల్లవాడు పాఠశాల రావడానికి ఆసక్తి పెరుగు తుంది తద్వారా డ్రాప్ ఔట్ స్థాయిని తగ్గించవచ్చు అని వివరించడం జరిగింది. అలాగే విద్యార్థులు మరియు ఉపాధ్యాయుల ఆరోగ్యంగా మరియు మానసికంగా బాగా ఉన్నప్పుడు మాత్రమే విద్యార్థి లో అభ్యసన స్థాయి బాగా జరుగుతుంది. కాబట్టి ఆరోగ్యంగా మానసికంగా ఉండడానికి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు. ఈ శిక్షణా కార్య క్రమానికి పర్యవేక్షకురాలిగాఅకాడమీక్‌మానిటరింగ్ అధికారి ధనలక్ష్మి, రామాంజనేయ రెడ్డి, విజయ లక్ష్మి, కీ రిసోర్స్ పర్సన్ లుగా వరలక్ష్మి వ్యవహరించారు.

# తోగట వీర క్షత్రియ రాష్ట్ర యువజన సంఘం ఉపాధ్యక్షుడిగా వేల్పుల సుబ్రమణ్యం



**చెన్నూరు మేజర్ న్యూస్:** తోగట వీర క్షత్రియ రాష్ట్ర యువజన సంఘం ఉపాధ్యక్షుడిగా మండలంలోని రామనపల్లి గ్రామానికి చెందిన వేల్పుల సుబ్రమణ్యంను నియమించినట్లు తోగట వీర క్షత్రియ రాష్ట్ర అధ్యక్షులు మోడెమ్ వీరాంజనేయ ప్రసాద్ తెలియచేసినట్లు వేల్పుల సుబ్రహ్మణ్యం తెలిపారు. తొగట వీర క్షత్రియ సంఘానికి వేల్పుల సుబ్రమణ్యం చేస్తున్న సమాజ,సంఘ సేవలను గుర్తించి ఆయనకు ఉపాధ్యక్షుడుగా నియామక పత్రం వాట్సప్ ద్వారా పంపారని తెలిపారు. ఈ సందర్భంగా వేల్పుల సుబ్రహ్మణ్యం యువజన సంఘంఉపాధ్యక్షుడుగాఎన్నికైనసందర్భంగారామనపల్లెగ్రామంలోని యువకుల అంత కలిసి పూలమాలలు వేసి శాలువతో ఘనంగా సన్మానిం చారు. ఈ సందర్భంగా వేల్పుల సుబ్రమణ్యం మాట్లాడుతూ నా మీద నమ్మ కంతో రాష్ట్ర ఉపాధ్యక్షుడుగానియమించినదుకురాష్ట్రఅధ్యక్షులుమోడెంవీరాంజనేయ ప్రసాద్,మిగతా రాష్ట్ర,జిల్లా సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. సంఘం బలోపేతానికిశక్తిమేరకుశక్తివంచనలేకుండాకృషిచేస్తాననిఅంతేకాకుండా ప్రజలకు, సంఘానికి ఎప్పటికి అందుబాటులో ఉంటు తోగట వీర క్షత్రియుల అభివృద్ధి కోసంనిరంతంకృషిచేస్తానన్నారు. కార్యక్రమంలో సుంకర రామ చంద్రుడు, గాంగరపు వరుణ్,పల్లా రమేష్ ,తప్పెట నరేంద్ర,యువకుల పాల్గొన్నారు.

# రాష్ట్రీయ వాల్మీకి ధర్మ సమాజ్ నూతన కమిటీలు ఎన్నిక

**– ఏపీ అధ్యక్షులుగా మేకల విజయ్ మోహన్ – నియామక పత్రాలు అందజేసిన దక్షిణ భారతదేశ అధ్యక్షులు గంపల గంగరాజు**



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** వాల్మీకుల ఎస్టి సాధనే లక్ష్యంగా ముందుకు సాగుతామని రాష్ట్రీయ వాల్మీకి ధర్మ సమాజ్ దక్షిణ భారత దేశ అధ్యక్షులు గంపల గంగరాజు ప్రకటించారు. సోమవారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర మరియు జిల్లా కమిటీలకు ప్రతినిధులను నియమిస్తూ వారికి నియామక పత్రాలను అందజేశారు. వాల్మీకులు జాతీయ స్థాయిలో ఐక్యంగా తమ వానిని వినిపించి,ఎస్టి సాధన కోసం ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ శాలువ,పూలమాలలు వేసి వారిని అభినందిస్తూ శుభా కాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్రీయ వాల్మీకి ధర్మ సమాజ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులుగా మేకల విజయ్ మోహన్,రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పూలకుంట్ల హరి, రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులుగా టేకుపల్లి శ్రీనివాసులు,రాష్ట్ర గౌరవ అధ్యక్షులుగా బొగ్గిటి కృష్ణమూర్తి,రాష్ట్రఉపాధ్యక్షులుగామురాకృష్ణ మూర్తి, అన్నమయ్య జిల్లా అధ్యక్షులుగా పిడుగు రఘు నాద్,అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులుగా మేకల వెంకటరమణలను నియమించడం జరిగిందని స్పష్టం చేశారు. వీరందరికి బొగ్గిటి కృష్ణమూర్తితో కలిసి దక్షిణ భారతదేశ అధ్యక్షులు గంపల గంగరాజు నియామక పత్రాలు అందించి బాధ్యతలు అప్పజెప్పారు. జాతీయస్థాయిలో కలసి కట్టుగా అందరినీ సమన్వయం చేసుకొని ముం దుకు సాగినప్పుడు మాత్రమే హక్కులను సాధిం చుకునే అవకాశం ఉన్నందున రాష్ట్రీయ వాల్మీకి ధర్మ సమాజ్ నిర్మాణాన్ని పూర్తిస్థాయిలో చేపట్టి పోరాడుతామని వెల్లడించారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు మేకల విజయ్ మోహన్ మాట్లాడుతూ తమపై విశ్వాసంతో అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వర్తిస్తామని పేర్కొన్నారు. అవకాశం కల్పించిన దక్షిణ భారతదేశ అధ్యక్షులు గంపల గంగరాజుకుకృతజ్ఞతలుతెలిపారు. అలాగే బాధ్యతలు తీసుకున్న ప్రతినిధులు మాట్లాడుతూ వాల్మీకుల ఎస్టీ లక్ష్యసాధన కోసం శక్తివంచను లేకుండాసేవలందించిరాష్ట్రీయ వాల్మీకి ధర్మస మాజ్ ఉనికినిచాటి చెబుతామని స్పష్టం చేశారు. రాష్ట్ర ,జిల్లా కమిటీ ప్రతినిధులుగా ఎన్నికైన వారికి పలువురు శుభాకాంక్షలు చెప్పి అభినందించారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సోదరులు పాల్గొన్నారు.

# నేషనల్ అచీవ్మెంట్ సర్వే(ఎన్ఏఎస్)పై అవగాహన కార్యక్రమం



**యర్రగుంట్ల మేజర్ న్యూస్ :** మండలం లోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఎన్ఏఎస్ (నేషనల్ అచీవ్మెంట్ సర్వే) పై ఒక్కరోజు అవగాహన కార్యక్రమంజరిగినది. ఈకార్యక్రమంలోభాగంగామండలంలోఎంపిక చేయబడిన 22 పాఠశాలలోని ప్రధానోపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం జరిగినది. ఈ సర్వేలో ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలలు ఎంపిక చేయబడినవి. సర్వే లో భాగంగా 03/11/2023 న ఎంపిక చేయబడిన 22 పాఠశాలలోని ఎంపిక చేయబడిన తరగతులకు పరీక్ష నిర్వహిస్తారు. తద్వారా పిల్లల యొక్క విద్యా ప్రమాణాలను తెలుసుకోవడానికి ఉపయోగ పడుతుంది. మండల విద్యాశాఖాధికారి శివ ప్రసాద్ , మండల విద్యాశాఖాధికారి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులుచంద్రఓబులరెడ్డిప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# సాయినాథ్ శర్మకు అపూర్వ ప్రజాదరణ

**ఘన స్వాగతం పలికిన గ్రామస్తులు..**

**కమలాపురం మేజర్‌న్యూస్ :** కమలాపురం నియోజకవర్గం పెండ్లిమర్రి మండలం శ్రీనివాసపురం గ్రామంలో కమలాపురం నియోజక వర్గ ప్రజానేత తెలుగు దేశం పార్టీ రాష్ట్ర టీడీపీ మాజీ కార్యదర్శి కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ కు గ్రామస్తులు విశేష ఆదరణ చూపి ఘనంగా స్వాగతం పలికారు. కమలాపురం నియోజక వర్గంలో రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో పోటి చేయాలని భావిస్తున్న సాయినాథ్ శర్మ కు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుండడంతో ప్రజాభిమానంతో ఆయన ముందుకు దూసుకెళ్తున్నారు, ఇందులో భాగంగా పెండ్లిమర్రి మండలం శ్రీనివాసపురం గ్రామంలో సోమవారం సాయంత్రం సాయినాథ్ శర్మ ను గ్రామస్థులు ఆహ్వానించి ఘన స్వాగతం పలికారు. బాజ భజంత్రీలతో బాణా సంచ పేల్చుతూ పూలవర్షం కురిపించారు. సాయినాథ్ శర్మ నాయకత్వం లో పనిచేసి ఆయన వెంట తామంతా స్వచ్ఛందంగా నడవడానికి సిద్ధమై తమ గ్రామానికి ఆహ్వానించామని గ్రామస్థులు పేర్కొంటున్నారు. గ్రామంలో ఈశ్వర రెడ్డి శివారెడ్డి ఆధ్వర్యంలో భారీ ఎత్తున ప్రజలు సాయినాథ్ శర్మకు మద్దతు పలికారు..



# గ్రామస్థాయి నుండి పవిత్ర మట్టి నవధాన్యాలు

**ఢిల్లీకి చేరిన అమృత కలశాలు..**



**కమలాపురం మేజర్ న్యూస్ :** వైయస్సార్ జిల్లా నుంచి బయలుదేరిన అమృత కలశాలు ఢిల్లీ చేరాయి. ఆజాదీకా అమృత మహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లా నుంచి నెహ్రూ యువ కేంద్రం మరియు వివిధ స్వచ్ఛంద సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో మట్టి కలశాలని తీసుకొని మదర్ థెరీసా సేవ సమితి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జూటురు విజయ్ కుమార్ సమక్షంలో సోమవారం ఢిల్లీ కేంద్రం లోని కుతుబ్మియార్ రాధాసొయామి సత్సంగ్ బీస్ నుండి రాజ్ భవన్ కర్తవ్య ఘాట్ కి అమృత్ కలశాను సమర్పించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామస్థాయి నుండి పవిత్ర మట్టి,నవధాన్యాలఅమృతకలశాలతో దేశ రాజధాని రావడం ఈ మహోత్సవ కార్యక్రమంలో పులివెందుల,కడప, కమలాపురం,పెండ్లిమర్రి, వేంపల్లి, వేముల,ఎర్రగుంట్ల స్వచ్ఛంద సంస్థ ల నిర్వాహకులు మైకేల్ విజయ్ కుమార్, సుబ్బారావు,హేమంత్,రాఘవేంద్రరెడ్డితదితరులతో కలిసి అమృత కలశాలను ఢిల్లీకి తీసుకెళ్లడం కడప జిల్లా యువత కి ఇది దేశభక్తి స్ఫూర్తినిస్తుందన్నారు.

# ఆర్థిక సహాయం చేసిన జనసేన నాయకులు

**రాజంపేట ప్రతినిధి మేజర్‌న్యూస్ :** రాజంపేట నియోజకవర్గం ఊటుకూరు పంచాయతీ పరిధిలోని కొండ్లోపల్లి గ్రామంలోనంద్యాల స్పందన అనే విద్యార్థిని రాజంపేట జడ్‌పి బాలికల పాఠశాల యందు 2022-2023 వ విద్య సంవత్సరం 10వ తరగతిలో పాఠశాల మొదటి స్థానం 514 మార్కులు సాధించింది. ఒక దళిత కుటుంబానికి చెందిన విద్యార్థిని ఇలాంటి ప్రతిభ కనబరిచినందుకు ప్రోత్సాహకంగా రాజంపేట జనసేన నాయకులు ఇడిమడకల సాయిశ్రీనివాస్ 2000, పోబోలు బాలసాయికృష్ణ 3000,అబ్బిగారి గోపాల్1000రూపాయలుఇచ్చిరాబోవుకాలంలోమంచి స్థాయికి చేరుకోవాలని అభినందలుతెలియజేసారు,కార్యక్రమంలోజనసేన యువ నాయకులు మన్నేరు సూరిబాబు,అబ్బిగారిగోపాల్,నంద్యాలహరి,గ్రామంలోనిజనసైనికులు, యువకులు పాల్గొన్నారు, రాజంపేట జనసేన నాయకులు మాట్లాడుతూ ఎల్లప్పుడూ మీకుఎటువంటిసహాయం కావాలన్నా మేము అండగా ఉంటామని, ముక్యంగా దళితకుటుంబాలలోనిఅమ్మాయిలుఉన్నతమైనచదువులు చదువుకొని ఉన్నతమైనస్థానంలోఉండాలనిఅందుకుజనసేనఎప్పుడు ముందుంటుందని అన్నారు.



## వీఆర్వోలు విధుల్లో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు

తహసిల్దార్ రామ్మోహన్



**రైల్వే కోడూరు మేజర్‌న్యూస్:** రైల్వే కోడూరు మండలంలో పనిచేస్తున్న వీఆర్వోల పనితీరు పట్ల రైల్వేకోడూరు తాహాసిల్దార్ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమాన్ని నిర్వహించగా, ఈ సందర్భంగా వీఆర్వోలతో ఆయన ప్రత్యేకంగా విధుల్లో నిర్వహించడం చేస్తే, శాఖా పరమైన చర్యలు ఉంటాయని అన్నారు. ముఖ్యంగా విధులకు రాకుండా సొంత పనులు చేసుకుంటూ చేతివాటం ప్రదర్శిస్తున్నారని, ఫిర్యాదులు భారీగా అందాయని ఇకమీదట ఎవరిపైనైనా ఫిర్యాదు వస్తే తప్పక చర్యలు తీసుకుంటామని అన్నారు. పూర్తి స్థాయిలో కోడూరు మండలంలో పనిచేస్తున్న వీఆర్వోల పనితీరు అత్యంత ఘోరంగా ఉన్నదని దీనిపై ఉన్నతాధికారులు కూడా ఫిర్యాదు చేస్తామని ఆయన హెచ్చరించారు.

## శారదా ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు నగదు బహుమతులు



**రైల్వే కోడూరు మేజర్‌న్యూస్ :** నియోజకవర్గంలో ఓబులవారిపల్లె మండలంలో మూగ శారద ఫౌండేషన్ ద్వారా 20 మంది విద్యార్థులకు లక్ష రూపాయల చెక్కులను పంపిణిచేసారు. సోమవారం ఓబులవారిపల్లి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రతి సంవత్సరం మెరిట్ విద్యార్థులను ఎంచుకొని మూగ శారద ఫౌండేషన్ ద్వారా మూగ శంకరరెడ్డి ఆధ్వర్యంలో చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రుషి ఇంగ్లీష్ మీడియా స్కూల్ కరస్పాండెంట్ యువరాజ, రమణయ్య, రాజు నాయక్, చలపతి, శ్రీనివాసులు, మల్లేశ్వరి పాల్గొన్నారు.

## ఓటర్ నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**కె.వి పల్లి మేజర్ న్యూస్ :** మండలంలోని కొత్తర ఓటర్ల నమోదు కొరకు నవంబర్ 4 ,5 తారీకు లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడనని కెవిపల్లి తహసిల్దార్ నరసింహులు తెలిపారు ఈ కార్యక్రమంలో బిఎల్వోలు విఆర్వోలు పాల్గొంటారని ఇందులో ఫారం 7 జాబితా మరణించిన వారి సవరణలు ఫారమ్ 6 నూతన ఓటర్ల జాబితా నమోదు కార్యక్రమం సద్వినియోగం చేసుకోవాలని సోమవారం విలేకరులకు తహసిల్దార్ నరసింహులు తెలిపారు.

## రాష్ట్ర స్థాయి నెట్ బాల్ పోటీలకు 12 మంది విద్యార్థులు ఎంపిక



**సిద్దవటం మేజర్‌న్యూస్ :** రాష్ట్ర స్థాయిలో జరిగే నెట్ బాల్, స్విమ్మింగ్ పోటీలకు సిద్దవటం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు 12 మంది ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీరాములు, ఫిజికల్ డైరెక్టర్ రెడ్డెమ్మలు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం వారు మాట్లాడుతూ ఈనెల 27వ తేదీన చెన్నూరు మండలం లోని రామనపల్లి జెడ్పీ హైస్కూల్లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెలక్షన్లు నెట్ బాల్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక జరిగిందన్నారు. తమ పాఠశాల నుంచి అండర్-14 విభాగం నుంచి 7వ తరగతి చెందిన శివశంకర్, జాస్మిన్ లు ఎంపికయ్యారన్నారు. అండర్-17 విభాగంలో 10వ తరగతికి చెందిన నవీన్, ఇస్మాయిల్ అలీ, 9వ తరగతికి చెందిన ఎన్. నందిని, స్టాండ్లో సిందూరి ఎంపికైయ్యారన్నారు. అండర్ -19 విభాగంలో 10వ తరగతికి చెందిన రమణ, గణేష్, ముఖేష్, స్టాండ్ బైలో సురేంద్ర ఎంపికయ్యారన్నారు. అంతేగాకుండా కడప స్పోర్ట్స్ స్కూల్లో ఈనెల 28వ తేదీన రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్ పోటీలకు ఎంపికలు జరిగాయని, ఈ పోటీలకు 10వ తరగతికి చెందిన డి. వాసు, 9వ తరగతికి చెందిన బి. వెంకటసాయి ఎంపికయ్యారన్నారు. నవంబర్ 9వ తేదీ నుంచి అండర్-17 విభాగం రాష్ట్ర స్థాయి నెట్ బాల్ పోటీలు నెల్లూరుజిల్లా ఆత్మకూరులో జరుగుతాయన్నారు. స్విమ్మింగ్ పోటీలు నవంబర్ 10వ తేదీ నుంచి తిరుపతిలో జరుగుతాయన్నారు. అయితే అండర్-14, అండర్-19 నెట్బాల్ పోటీలు క్రిష్ణా, విజయవాడలో జరుగుతాయని వాటికి ఇంకాడేట్ వెలువడ లేదన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్పంచ్ పుట్టిన రోజు వేడుకలు

– అనాధవృద్ధులకు అల్పాహారం, అన్నదానం



అనాధవృద్ధులకు అన్నదానంనిర్వహిస్తున్న వైకాపానాయకులు

**వేంపల్లె మేజర్‌న్యూస్:** మండల జగనన్న సచివాలయాల కన్వీనర్ ఆర్.శ్రీనివాసులు (సర్పంచ్) పుట్టిన రోజు వేడుకలను వైకాపా నాయ కులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. సోమవారం స్థానిక రాజీవ్ నగర్ కాలనీలోని మధర్ థెరిస్సా అనాథ వృద్దాశ్రమంలో వృద్ధులకు ఉదయం అల్పాహారం పంపిణీ చేశారు. అలాగే పాత గండిరోడ్డులో ఉన్న మధర్ థెరిస్సా ఛారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమంలో అనాధవృద్ధులకు అన్నదానం నిర్వహించారు. అలాగే స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు.అనంతరం వైకాపా యువనేత ఆదినారాయణ రెడ్డి మాట్లా డుతూ తమఅభిమాననాయకుడుపుట్టిన రోజు వేడుకలను అనాధవృద్ధుల మధ్య నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్న ఆర్. శ్రీనివాసులుకుఆయనప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. నిండు నూరేళ్లు సుఖసంతో షాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగ వంతుని ప్రార్థించారు.ఈకార్యక్రమంలోసచి వాలయ కన్వీనర్లు పుల్లయ్యతోట నగేష్, బ్రహ్మ నందకుమార్, నాయకులునాగేంద్ర,మహేష్, చాంద్‌బాషా, భూషణం, ఆదినారాయణ, దివాకర్, రామకృష్ణ, యోగ, బండికేశవ,లోకేష్,గణేష్,అంజీ, ప్రసాద్, శ్రీకాంత్, బాబు,సుబ్బయ్య,శివ,పవన్ పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన అండర్-19 రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ పోటీలు

– విజేతలుగా నిలిచిన తూర్పు గోదావరి,అనంతపురం జట్లు



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** 67వ రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ అండర్ -19 బాస్కెట్ బాల్ పోటీలు అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణంలోని జిఆర్టీ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ మైదానంలో సోమవారం ముగిశాయి.ఇందులో అండర్ -19 బాలురు విభాగం ఫైనల్స్ నందు తూర్పుగోదావరి, కృష్ణా జట్లు తలపడగా తూర్పుగోదావరి జట్టు విన్నర్స్,కృష్ణ జట్టు రన్నర్స్ గా నిలి చింది.పశ్చిమ గోదావరి మూడో స్థానం, విశాఖపట్నం జట్టు నాలుగో స్థానంలో నిలిచాయి. అదేవిధంగాబాలి కల విభాగం ఫైనల్స్ నందు అనంతపురం – పశ్చిమ గోదావరి జట్లు తలపడగా అనంతపురం జట్టు విన్నర్స్, పశ్చిమ గోదావరి జట్టు రన్నర్సుగా నిలువగా, తూ ర్పుగోదావరి మూడో స్థానం, గుంటూరు జట్టు నాలుగో స్థానంలో నిలి చాయి.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మా నూజా మున్సిపల్ చైర్ పర్సన్ వి.మనూజ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ ఈ పోటీలు ఎంతో హెూ రాహెూరీగా జరగడంతో క్రీడాకారుల నుఆద్యంతం ఆకట్టుకు న్నాయన్నారు. రాష్ట్రస్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థు లకు శుభాకాంక్షలు తెలియ జేస్తూ, జాతీయస్థాయి బాస్కెట్ బాల్ పోటీల్లో రాణించాలని ఆకాంక్షిం చారు.అనంతరం 23వ వార్డు కౌన్సిలర్ గిరిజ సాయిశేఖర్ రెడ్డి ,ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలప్రిన్సిపల్ గోపతి బాలకృష్ణ మూర్తితో కలిసి ఆమెవిన్నర్స్, రన్నర్స్ జట్లకు ట్రోఫీలనుఅంద జేశారు. అదేవిధంగా క్రీడాకా రులకు మెడల్స్ అందజేసి అభినందిం చారు. కార్యక్రమంలోటోర్నమెంట్ అబ్జ ర్వర్‌వాకా నాగ రాజ ,ఆర్గనైజింగ్ కార్యదర్శులు నరేష్ బాబు, నాగరాజ, అజీమ్,ప్రసాద్ నాయక్ వ్యాయా మ ఉపాధ్యాయులు క్రీడాకారులు పాల్గొన్నారు.

## విద్యార్థులు డిజిటల్ బ్యాంకింగ్‌పై అవగాహన కలిగి ఉండాలి




**మైదుకూరు మేజర్‌న్యూస్ :** విద్యార్థి దశ నుంచి విద్యార్థిలు డిజిటల్ బ్యాంకింగ్ అంశంపై అవగాహన కలిగి ఉండాలని మైదుకూరు కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపాల్ విజయ, పదవ సచివాలయ మహిళా పోలీసు సునందలు అన్నారు. సోమవారం కిశోర మేళలో భాగంగా విద్యార్థినిలకు రూమ్ టు రీడ్ ఆధ్వర్యంలో అవగాహన కల్పిస్తూ సైబర్ నేరాలు, ఓటీపీలు, సైబర్ సేఫ్టీ పై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థినీలకు డ్రాయింగ్ కాంపిటీషన్, క్విజ్ కార్యక్రమాలను నిర్వహించి అనంతరం బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష పేద ప్రజలకు ఒక వరం



**రామాపురం మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష పథకం పేద ప్రజలకు ఒక వరం లాంటిదని ఎంపీడీవో హైదరవల్లి వైద్యాధికారి విజయ్ కుమార్ లు అన్నారు. మండలం లోని సరస్వతి పల్లి సచివాలయం వద్ద సోమవారం జగనన్న ఆరోగ్య సురక్ష పథకం వాటి ప్రాధాన్యత గురించి ప్రజలకు ప్రజలకు వివరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో పలు రకాల వ్యాధులకు సంబంధించి ఇంటింటి సర్వే నిర్వహించారు గ్రామాలలో జరిగే ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా పలు వ్యాధులకు సంబంధి ంచిన వైద్యాధికారులు వ్యాధిగ్రస్తు లకు చికిత్సలు చేసి వారికి ఉచితంగామందులు ఇవ్వడమే కాకుండా దీర్ఘకాలికంగా అనుభవిస్తున్న వారికి పెద్ద ఆసు పత్రులలో చికిత్సల కోసం ప్రభు త్వం పంపడం జరుగుతుందన్నారు. ఈ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో వైద్యాధికారి, వినోద్ కుమార్ ఉప సర్పంచ్‌పద్మజ ఎంపీటీసీ నాగభూషణమ్మ ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మజ కార్యదర్శి సంజీవరెడ్డి వైఎస్ఆర్ సీపీనాయకులుసూరంవెంకట సుబ్బారెడ్డి చంద్ర ్యయ్య సత్యనారాయణరెడ్డివెంకటసుబ్బయ్య సచి వా లయ సిబ్బందిఆరోగ్య సిబ్బంది అంగన్వాడి కార్యకర్తలు ఆశ కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## టిడిపి తీర్థం పుచ్చుకున్న వైసిపి నాయకులు

**వీరపునాయనపల్లి మేజర్‌న్యూస్ :** వియన్ పల్లి మండలం యు రాజుపాలెం పంచాయతీ పరిధిలోని కదిరేపల్లి గ్రామంలో వైసిపి నాయకులు ఎక్స్ ఎంపిటిసి బొమ్మేపల్లి రామచంద్రారెడ్డి తన అనుచరగణంతో కలిసి పుత్తా నరసింహరెడ్డి సమక్షంలో వైసిపి నాయకులు టిడిపిలో చేరారు ఈ సందర్భంగా టిడిపి పార్టీ కండువా కప్పి సాదరంగా స్వాగతించిన పుత్తా నరసింహారెడ్డి. ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంభూపాల్ రెడ్డి.లు స్వాగతించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## మహిళల మధ్య పుట్టిన రోజు వేడుకలు



**వేంపల్లె మేజర్‌న్యూస్:** స్థానిక బొడ్డుచావిడి వీధి మహిళల మధ్యసర్పంచ్ ఆర్.శ్రీనివాసులు పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి మహిళలకు, పిల్లలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా మహిళలందరూ సర్పంచ్ ఆర్.శ్రీనివాసులుకు శుభాకాంక్షలు తెలిపారు. ఆయురారోగ్యాలతో సుభిక్షంగాఉండాలనిభగవంతున్నివేడుకున్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా యువకులు నాగార్జున పాల్గొన్నారు.

# మళ్లీ జగన్ సీఎం కావాలి

మండల అధ్యక్షుడు సానబోయిన శేఖర్ యాదవ్ పాదయాత్ర



**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ :** పేద, బడుగు బలహీనవర్గాల ఆర్థిక స్వావలంబనకు రాష్ట ప్రజలకు సకాలంలో సంక్షేమ పథకాలు అందాలన్నా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావాలని, అలాగే గత30సంవత్సరాలుగా అభి వృద్ధికి నోచు కోని నియోజక వర్గాన్ని అభి వృద్ధి పథంలో నడిపించిన ఎమ్మెల్యే రాచ మల్లు శివప్రసాద్ రెడ్డి రానున్న ఎన్నికలలో 3వ సారి ఎమ్మెల్యేగా గెలుపొంది నియోజక వర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపేందుకు ప్రొద్దుటూరు ఎంపీపీ శేఖర్ యాదవ్ పట్టణం లోని రామే శ్వరం మోరీల వద్ద ఉన్న చౌడమ్మ ఆలయం వద్ద నుండి నం దవరం చౌడమ్మఆలయంవరకు సోమవారం పాద యాత్ర ప్రారంభిం చారు.ఎమ్మెల్యే రాచమల్లు శివప్ర సాద్ రెడ్డి, పలువురు వైసీపీ నాయ కులు, కార్యకర్తలు పా ల్గొనగా చౌడ మ్మకు ప్రత్యేక పూజలు నిర్వహి ంచి, అనం తరం జండా ఊపి పాదయాత్రను ప్రారం భించారు. ఈ పాద యా త్ర ప్రతి రోజు 23కిలోమీటర్ల మేర కొనసా గుతుందని,100 మందితో పాదయాత్రకొనసాగించి గురు వారం రాత్రి సమయానికినందవరంచేరనుం దన్నారు. కార్యక్రమంలో ఆయన సతీమణి, సోముల వారి పల్లి సర్పంచ్ ప్రశాంతి శేఖర్, బిసి నేత చల్లా రాజగోపాల్ యాదవ్, మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, మున్సిపల్ వైస్ చైర్మన్ ఆయిల్‌మిల్‌ఖాజా, వైయస్ ఆర్సీపీ రాష్ట్ర అద నపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి,పోలీస్‌కంప్లైంట్ అథారిటీ బోర్డు మెంబర్ కాకర్లనాగ శేషారెడ్డి, ప్రొద్దు టూరు పట్టణఅధ్యక్షుడుకామిశెట్టిబాబు, పట్టణ అధ్యక్షురాలు కోనేటి సునంద, ప్రొద్దుటూరు, రాజుపాలెంవైసీపిమండలా ధ్యక్షు లుమార్తల ఓబులరెడ్డి,వైసిపికౌన్సిలర్లు,ఎంపీటీసీలు,సర్పం చులు,ఇతరనాయకులు,కార్యకర్తలు, రాచమల్లు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


# విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**
కడప నియోజకవర్గంలో
కడప సిటీ, క్రైం
టౌన్, అర్బన్
జమ్మలమడుగు నియోజకవర్గంలో
జమ్మలమడుగు అర్బన్,
మైలవరం,
పెద్దముడియం

ప్రొద్దుటూరు నియోజకవర్గంలో
ప్రొద్దుటూరు రూరల్, అర్బన్
మైదుకూరు నియోజకవర్గంలో
చాపాడు, ఖాజీపేట,
బీ మఠం
బద్వేలు నియోజకవర్గంలో
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్,అర్బన్

**అన్నమయ్య జిల్లా**
రాయచోటిలో
రాయచోటి క్రైం, సంబేపల్లి
పీలేరు నియోజకవర్గంలో
గుర్రంకొండ
రాజంపేట నియోజకవర్గంలో
ఒంటిమిట్ట, వీరబల్లి
ఓబులవారిపల్లి, పెనగలూరు

మదనపల్లి నియోజకవర్గంలో
మదనపల్లి రూరల్, అర్బన్
తంబళ్లపల్లె నియోజకవర్గంలో
పిటియం, పెద్దమండ్యెం
కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

సూర్య
యన్.ఆరీఫ్ అలి రీజినల్ మేనేజర్
ఇర్షాద్ బేగ్ బ్రాంచ్ మేనేజర్
సెల్ :
80740 10854
98854 04140
76720 42522


# స్పందన ఫిర్యాదులు పునరావృతం కాకూడదు

ఎస్పీ కృష్ణారావు



**రాయచోటి టౌన్, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందనలో వచ్చే ఫిర్యాదులపై సకాలంలో స్పందించి చట్ట ప్రకారం యుద్ధప్రాతిపదికన పరిష్కారం చూపాలని, ఆయా అర్జీలకు ప్రాధాన్యత ఇచ్చి నిర్ణీత సమయంలోగా విచారించి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని, ఫిర్యాదులు పునరావృతం కాకూడదని జిల్లా ఎస్పీ కృష్ణారావు జిల్లా పోలీసు అధికారులకు ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో స్పందన కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి వారి సమస్యలను జిల్లా ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో 86 మంది ఫిర్యాదు దారులు తమ అభ్యర్థనలను వ్రాత పూర్వకంగా విన్నవించుకున్నారు. ఇందులో ఈ కార్యక్రమంలో కుటుంబకలహాలు, ఆర్థిక పరమైన నేరాలు, ఆస్తి తగాదాలు, ఇతరత్రా కారణాలతో ఫిర్యాదులు అందాయి. అనంతరం జిల్లా ఎస్పీ ఫిర్యాదు దారులతో ముఖాముఖి ద్వారా సమస్యలను అడిగి తెలుసుకుని, వారి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి, బాధితులకు న్యాయం జరిగేలా చూస్తానని భరోసా ఇచ్చారు. అలాగే స్పందన కార్యక్రమంలో ఎట్టి పరిస్థితుల్లో కూడా స్పందన ఫిర్యాదుల పట్ల అలసత్వం వహించకూడదని అధికారులను అదేశించారు. వచ్చిన పిర్యాదులపై సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవలసిందిగా, ఫిర్యాది దారులకు చట్టపరిధిలో సత్వర న్యాయం అందించాలని, సమస్యలపై తీసుకున్న చర్యల నివేదికను ఎప్పటికప్పుడు పోలీసు ప్రదాన కార్యాలయానికి అందించవలసిందిగా జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు. స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, నిర్దేశించిన గడువులోగా ఫిర్యాదు దారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం జరుగుతుందని ఎస్పీ కృష్ణారావు తెలిపారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు శ్రీరామ రక్ష



**అన్నమయ్య బ్యూరో, మేజర్‌న్యూస్ :** జగనన్న ఆరోగ్య సురక్ష నిరుపేదలకు శ్రీరామరక్ష అని ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాథ్ రెడ్డి అన్నారు. అన్నమయ్య జిల్లా రాజంపేట నియోజకవర్గం వీరబల్లె మండలం తాటి గుంట పల్లి పంచాయతీ సచివాలయం నందు ఆ గ్రామ సర్పంచ్ గోపిరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటుచేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఎంపీపీ పాల్గొని జగనన్న ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష అనే కార్యక్రమం పేదలకు వరం అని తెలిపారు. సురక్ష కార్యక్రమంలో ఎంతో ఖర్చుతో కూడుకున్న మెడిసిన్, డాక్టర్లు ఇలాంటి కార్యక్రమములో పాల్గొనడం చాలా సంతోషమన్నారు. అక్కడికి వచ్చేసాను ప్రజలకు అభిమానులకు సిబ్బందికి ఆ గ్రామ సర్పంచి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ మల్లేశ్వరి వి ఆర్ విద్యాసంస్థల అధినేత వీ అర్, రెడ్డి, మాజీ సర్పంచ్. తాటి గుంటపల్లి గ్రామం ఎంపీటీసీ పురుషోత్తం రెడ్డి, వైయస్సార్ పార్టీ నేతలు, ప్రభుత్వ వైద్య సిబ్బంది,ప్రైవేట్ వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు


సూర్య
పాఠకులకు విజ్ఞప్తి

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.
అభిప్రాయాలు పంపదలిస్తే...
ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య
వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు
8074010854,9885404140
చిత్తూరు, తిరుపతి జిల్లాలు
7672042522
ఈ నెంబర్లకు సంప్రదించండి


# పేద ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట...

**పెద్దతిప్పసముద్రం , మేజర్ న్యూస్ :** పేద ప్రజల ఆరోగ్యానికి వైఎస్సార్సీపీ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎంపీపీ మహమ్మద్, జడ్పీటీసీ ఉంగరాల శివన్న,పేర్కొన్నారు.సోమవారం పెద్ద తిప్ప సముద్రం మండలం కాట్నగల్లు గ్రామపంచా యతీలో జగనన్న ఆరోగ్యసురక్షకార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు సీఎం జగన్ మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రవేశపెట్టారని ఈ కార్యక్రమాన్ని ప్రజల సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పౌష్టికాహార స్టాల్స్ ను వారు పరిశీలించారు. ఎంపీడీవో గిరిధర రెడ్డి, తహసీల్దార్ విద్యాసాగర్,మండలసచివాలయ కన్వీనర్‌డిప్ రమణ,వైసీపీమండల అధ్యక్షులు గణపతి రెడ్డి, జిల్లావ్యవసాయసలహా మండలి సభ్యులు దూలం రవికుమార్‌రెడ్డి,స్థానికసర్పంచ్ అనసూయమ్మ, సర్పంచులు పూల గిరీష్, తమక శంకర్, సుబ్బిరెడ్డి, నాగరత్నమ్మ భాస్కర్ నాయుడు, రహంతుల్లా, మాజీ సర్పంచ్ వెంకట్, ఉపసర్పంచ్ మధుకర్‌రెడ్డి, ఎంపీటీసీలువెంకటరమణమ్మ ఉత్తన్న, కేశవ, ఎం ఈఓ నారాయణ,ఏఈలుఉత్తన్న,హరి,శ్రీనివా సులు, డాక్టర్లుశంకర,అభిలాష్,ఐసిడిఎస్‌సూపర్వైజర్ భవాని, వైసిపి నాయకులు సుబ్బరాం, సందీప్ రెడ్డి, దిలీప్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, దండు శ్రీనివాసులు, వెంకట్ రెడ్డి, సచివాలయ సిబ్బంది, వైద్య సిబ్బంది, పాల్గొన్నారు.



# టిడిపి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లండి

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి బలోపేతానికి కృషి చేయాలని మదనపల్లి మాజీ శాసన సభ్యులు,నియోజకవర్గ ఇంచార్జి దొమ్మలపాటి రమేష్ దిశానిర్దేశం చేశారు. ఆయన ఆధ్వర్యంలో సోమవారం అన్నమయ్య సర్కిల్ నందు గల టిడిపి కార్యాలయంలో మదనపల్లి నియోజకవర్గ క్లస్టర్,యూనిట్,బూత్ ఇంచార్జీల భవిషత్ కార్యాచరణపై ట్రైనింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబు షూరిటీ – భవిష్యత్తుకు గ్యారెంటీ ఇంటింటికీ ప్రచార కార్యక్రమం వేగవంతం చేయటం,ఇంటింటి ప్రచారం,విధులు, విధానాలు,ఓటర్ వెరిఫికేషన్,కుటుంబ సాధికార సారథులు,టెలిగ్రాం బాటపై అవగాహన వంటి వాటిపై దృష్టి సారించాలన్నారు. వచ్చే ఏడాది జరిగే శాసనసభ ఎన్నికలకుఇప్పటినుంచేసమయం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో బొమ్మిశెట్టి పురుషోత్తం,నిస్సార్ అహ్మద్,చుక్కా విజయ్ కుమార్ మదనపల్లి నియోజవర్గంక్లస్టర్‌ఇంచార్జిలు,యూనిట్‌ఇంచార్జిలు,బూత్ ఇంచార్జిలు పాల్గొన్నారు.



# శ్రీ వీరభద్రస్వామి, భద్రకాళీ అమ్మవారి ఉత్సవ మూర్తులకు పల్లకి సేవ



**రాయచోటి టౌన్, మేజర్‌న్యూస్ :** దక్షిణ కాశీగా పేరొందిన రాయచోటిలోని శ్రీ భద్రకాళీ సమేత శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానంలో సోమవారం సందర్భంగా సాయంత్రం శ్రీ వీరభద్ర స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులకు పల్లకి ఉత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ పల్లకి ఉత్సవం నందు కన్నడ భక్తులతోపాటు స్థానిక భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ప్రత్యేక పూజల శంకరయ్య స్వామి, కృష్ణయ్య స్వామి, చంద్రశేఖర్ స్వామి, శశిధర్ స్వామి, నాగేశ్వరయ్య స్వామి, మల్లికార్జున స్వాములు భక్తులందరికి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ ఉత్సవ కార్యక్ర మంలో ఆలయ ఛైర్మన్ పోలంరెడ్డి విజయమ్మ, ఆలయ ఈవో రమణారెడ్డి, పాలకమండలి సభ్యులు, సురేష్ కుమార్ పలువురు పాల్గొన్నారు.

# ఉచితంగా 11 వేల ఇండ్లకు కుళాయి కనెక్షన్లు

## ఎమ్మెల్యే రాచమల్లు



**ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ :** స్థానికపరిధిలోపట్టణంలో త్రాగునీరు, మురికి కాలువల అభివృద్ధి పనులు ప్రారంభించాలని అధికారులకు ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి సూచించారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలోని అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజలను పట్టి పీడిస్తున్న త్రాగునీటి, కాలువల సమస్యలపై సత్వర చర్యలు తీసుకోవాలన్నారు. 150 కోట్లతో త్రాగు నీటి సమస్యకు పరిష్కారం చేయడానికి సిద్ధం కావాలన్నారు. కాలువలు పూర్తి స్థాయిలో ఆధునీకరణ లేకపోవటం, ప్రధానమైన 5 కాలువలను ఆధునీకరణ చేయాలని సూచించారు. 41 వార్డులకు సంబంధించిన కాలువలు 72 కిలోమీటర్లు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. కాలువల ఆధునీకరణ, శిల్ట్ తీసివేయటం, కాలువల కవరింగ్ వంటి పనులు చేయాలన్నారు. కొత్తపల్లి, రామేశ్వరం కాలువలు ప్రధానం, పెద్ద కొలాయి దగ్గర నుండి సినీ హబ్ వరకు ఆధునీకరణ, అన్ని ప్రధాన కాలువలు దీనికే అనుసంధానం చేయాలని ఆయన సూచించారు. కాలువలు వెడల్పు తక్కువ వుండి ఫ్లో ఎక్కువ కావటం సిల్ట్ ఉండటం వలన కాలువలు పొంగి పొర్లుతున్నాయని ఆయన వివరించారు. 170 కోట్లతో కాలువల ఆధునీకరణ చేపట్టనున్నామని ఆయన తెలిపారు. కొత్తపల్లె వరకు కాలువలు పెంచుకొని పోయి, అక్కడ 5 ఎకరాల స్థలం తీసుకొని కాలువ నీటిని శుభ్రపరిచే యంత్రాలు అమర్చనున్నామ న్నారు. అధికారులను సమన్వయపరచి పనులు నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు. 70 సంవత్సరాల క్రితం వేసిన పైప్ లైన్లు ఇప్పటికీ ఉపయోగి స్తున్నామని, టిడిపి ప్రభుత్వ హయాంలో ఇవి మార్చలేదన్నారు. పైప్ లైన్ మార్చటానికి సీఎం జగన్ మోహన్ రెడ్డి తో మాట్లాడి పనులు చేపట్టామని తెలిపారు. అన్ని సాంకేతిక పరమైన అనుమతులు పొందామని పేర్కొన్నారు. బ్రిటిష్ కాలంలో కట్టిన రామేశ్వరంఓవర్‌హెడ్‌టాంక్‌నేడు డెమోలిష్ చేస్తామని, వైఎంఆర్ కాలనీ అలాగే మున్సిపల్ స్కూల్ నందు వున్న టాంక్ లను డెమోలిష్ చేస్తామని, 11వేల ఇండ్లకు కోలాయి కనెక్షన్లు ఇవ్వనున్నామన్నారు. సమన్వయ లోపంతో పనులు జాప్యం జరుగుతోందని ఆయన అన్నారు. గత పాలకులు చేసిన పొరపాట్లు మేము చేయమని ఆయన పేర్కొన్నారు. పనులు ప్రారంభించి ప్రజలకు వారి ఆస్తులకు భంగం కలగకుండా పనులు చేయనున్నామని తెలిపారు. మౌలిక వసతులు సౌకర్యాల కల్పనలో వైసిపి ప్రభుత్వం ముందు ఉంటుందన్నారు. 3 సార్లు నేను ఎంఎల్‌ఏ అయ్యే సమయానికి నియోజకవర్గ పరిధిలో అన్ని మౌలిక వసతులు కల్పిస్తామని, 4-5నెలల సమయంలో పనులు ప్రారంభిస్తామనిపేర్కొన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ ఆయిల్ మిల్ ఖాజా, భీమునిపల్లినాగరాజు, కౌన్సిలర్స్‌భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, పిట్టా బాలాజీ, వరికుటి ఓబుల్ రెడ్డి, ఎస్సీ నా యకులు స్నూకర్ భాస్కర్, రాజుపాలెం మండల కన్వీనర్ రాజారెడ్డి, గోపల్లెజి రెడ్డి గోవర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# దళితులు రాజకీయాల్లో ఉండకూడదా...బెనర్జీ తల్లి



**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ :** తన కొడుకు బెనర్జీ తనకు ప్రాణహాని ఉందని గతంలోనే తనకు చెప్పినట్లు బెనర్జీ తల్లి రామేశ్వరం బుజ్జమ్మ పాత్రికేయులు సమావేశం ఏర్పాటు చేసి సోమవారం వెల్లడించారు. తన కొడుకు వైఎస్ఆర్సిపి పార్టీలో తిరగటం తప్పా అని, పార్టీలో తిరిగితే బెదిరింపులు పాల్పడతారా అంటూ ప్రశ్నించారు. టిడిపి నాయకుల మాట వినలేదని తన కొడుకు పై దాడికి తెగబడి హత్యాయత్న ప్రయత్నంలో తలకు తీవ్రమైన గాయం, భుజానికి కొడవలి దెబ్బలు, చేతి వేళ్ళు తెగి తన కుమారుడు ప్రాణాపాయ స్థితిలో ఉన్నాడని ఆమె బాధను వ్యక్తం చేస్తూ, వైద్య ఖర్చుల పరంగా తమకు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అండగా ఉన్నందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. తన కొడుకుపై జరిగిన దాడిని ఆమె తీవ్రంగా ఖండిస్తూ జరిగిన అన్యాయానికి టిడిపి నాయకులు జవాబు చెప్పాలని, తగిన న్యాయం చేయాలని ఆమె కోరారు. బస్సు యాత్రను ఆపే ప్రయత్నంలో భాగంగానే టిడిపి నాయకులు తన కుమారుడిపై దాడికి పాల్పడి హత్యయత్నం చేశారని ఆమె ఆరోపించారు

# ప్రజల గుండెల్లో చంద్రబాబు



**కడప మేజర్‌న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి తెలుగు దేశం పార్టీ జాతీయ నాయకులు నారా చంద్రబాబు నాయుడు ఇప్పటికీ ప్రజల గుండెల్లో ఉన్నారని తెలుగుదేశం పార్టీ కడప నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ వి ఎస్ అమీర్ బాబు, సీనియర్ నాయకులు అలంకాన్ పల్లి లక్ష్మీరెడ్డి, యువ నాయకులు మన్మోహన్ రెడ్డిలు అన్నారు. కడప నగరంలోని 37వ డివిజన్ ఇంచార్జ్ జకీర్ హుస్సేన్, డాక్టర్ అసోసియేషన్ కార్యదర్శి నసీవుద్దీన్ ల ఆధ్వర్యంలో గడపగడపకు చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టారంటూ ప్రజలకు తెలుపుతూ ఇంటింటికి ప్రచారం కార్యక్రమాన్ని చేపట్టమన్నారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు రాష్ట్రానికి చేసిన మేలు ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చి ఎన్నో కుటుంబాలకు బాసటగా నిలిచారని ఎంతోమంది విద్యార్థుల జీవితాలను వెలుగు నింపారని పేద బడుగు బలహీన వర్గాల ప్రజలగుండెల్లోఎప్పటికీఉంటారనితెలిపారు ఎటువంటిఆధారం లేని కేసులో అరెస్టు చేసి 51 రోజులు గడుస్తున్న జగన్మోహన్ రెడ్డికి పైశాచిక ఆనందం ఇంకా తీరలేదన్నారు చంద్రబాబు కడిగిన ముత్యము వలెబయటకువస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగరఉపాధ్యక్షులుకొండా సుబ్బయ్య, కడుప నగరం ఉపాధ్యక్షులు ప్రముఖ న్యాయవాది లింగాల శంకర్ రెడ్డి, ఆదిల్, మాజీ సర్పంచ్ వెంకటేష్, మైనార్టీ కార్యదర్శి నాసర్ అలీ, జయరాం రెడ్డి, ఓబుల్ రెడ్డి, పిచ్చయ్య, బాబా ఫక్రుద్దీన్, మామిళ్ళ శివ, చిప్పగిరి శీను, ఫజల్, సాదక్, వసీం, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# గడప గడపకు కార్యక్రమంలో మీకు రోడ్లు కనిపించవా?



**రాయచోటి మేజర్‌న్యూస్:** రాయచోటి జిల్లా కేంద్రం అయిందని ఆనందపడాలో, మున్సిపాలిటీ పరిధిలోని రోడ్లన్నీ గుంతలు, మిట్టలు నడవాలంటేనే వృద్ధులు, పిల్లలు, తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వారిని చూసి బాధపడాలో అర్థం కావడం లేదని బిజెపి నాయకుడు ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని 4 వార్డు కలకడ జబ్బర్ ఇంటి ఎదురుగా రోడ్డు పరిస్థితి అధ్వానంగా ఆస్పత్రికి వెళుతున్న ఒక వృద్ధురాలిని గుంతలు మిట్టలుగా ఉన్న రోడ్డుపై ఆ వృద్ధ మహిళ జారి పడకుండా అక్కడ ఉన్న బిజెపి నాయకుడు వృద్ధురాలి చెయ్యి పట్టుకుని సహకరించారు. పిల్లలు స్కూల్ వెళ్లాలన్నా ముస్లిమ్స్ ఆడపడుచులు ఇబ్బంది పడుతుంటే. అధికారులకు, అధికార పార్టీ వైసీపీ నాయకులకు ఇలాంటివి కనపడవా అని ఆయన ఈ సందర్భంగా నిలదీశారు. ఎమ్మెల్యే అభివృద్ధి గురించి గొప్పలు చెప్పుకుంటారు కదా మరి ఇలాంటివి గడపగడప కార్యక్రమంలో కనబడవా అని ప్రజల కోసం భారతీయ జనతా పార్టీ, తరపున అడుగుతున్నా మన్నారు. పట్టణంలో కనీస మౌ లిక సతులును కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

# తమ కుటుంబానికి రక్షణ కల్పించి,న్యాయం చేయండి

## - పోలీసులకు బాధితురాలు ముత్యాలు సిద్ధేశ్వరి



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** దురుద్దేశముతో తన భర్తపై దాడి చేసిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకొని తమ కుటుంబానికి రక్షణ కల్పించాలని పెద్దమండ్యం మండలం ఎస్.ఐకి ముత్యాల చంద్రశేఖర్ భార్య ముత్యాలు సిద్ధేశ్వరి ఫిర్యాదు చేశారు. అన్నమయ్య జిల్లా పెద్దమండ్యం మండలం, బండమీద పల్లి పంచాయతీ, వెలిగళ్ళ గ్రామం కొట్టెవాండ్ల పల్లికి చెందిన మేము వ్యవసాయం చేసుకొంటూ జీవనం కొనసాగిస్తున్నామన్నారు. మాకు 2019 నుంచి 950,951, 356, 357, 358,359 సర్వే నెంబర్లలో మెత్తము విస్తీర్ణం 1.80 ఎకరా సెంట్లు భూమి వున్నదని పేర్కొన్నారు. 2002 సంవత్సరంలో కోర్టు నుంచి నాకు ఆర్డర్ వచ్చిందని వెల్లడించారు. తాము ఆ భూమిని నేను సాగు చెసుకొంటు ఉన్నామన్నారు. ఆ భూమికి సంబంధించి తమకే హక్కు కల్పిస్తూ కోర్టు ఆర్డర్ కాపీలు కూడా ఉన్నాయని వివరించారు. అయితే పున్నపు చిన్న రెడప్ప కుమారుడైన పున్నపు శ్రీనివాసులు తమ భూమిని కాజేయాలని దురుద్దేశముతో ఇతనికి ఏ ఆధారము లేకుంటే తమపైకి గత కొన్ని ఏళ్లుగా కక్షకట్టి ఆ భూమిని దౌర్జన్యంగా ఆక్రమించుకొవాలని అనేకసార్లు గొడవలు పడి మాపై దాడి చేయడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో ఈ నెల 28వ తేది (శనివారం) పొలంలో తాము వ్యవసాయం చేసుకొని ఇంటికి వచ్చే సమయంలో పున్నపు రెడ్డెప్ప కొంతమందితో వచ్చి మాఇంటి ప్రాంగణంలో నాభర్త,నాపై దాడిచేసి హత్యయత్నం చేయడానికి ప్రయ త్నించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. గాయాలపాలైన తాము మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రి నందు చికిత్స పొందుతున్నామని తెలిపారు. వారి నుండి ప్రాణ హాని ఉందని కావున వారి నుండి తనకు,తన కుటుంబానికి రక్షణ కల్పించి,వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని న్యాయం చేయాలని కోరారు.

# టీటీడీ కళ్యాణమండపంనీ బాగు చేయండి



**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** జమ్మలమడుగు పట్టణంలో నారాపుర వెంకటేశ్వర దేవస్థానం వద్ద వున్న టీటీడీ కళ్యాణమండపం ను టీటీడీ అధికారులు బాగు చేసి పేదలకు అందుబాటులోకి తేవాలని సీపీఎం జమ్మలమడుగు కార్యదర్శి వీరనాల.శివ నారాయణ తెలిపారు. సోమవారం నాడు స్థానిక ఎన్జీఓ కార్యాలయం నందు విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శివ నారాయణ మాట్లాడుతూ గతంలో జమ్మలమడుగు లోని టీటీడీ కళ్యాణమండపం కళా వైభవంగా వెలిగింది అన్నారు. తక్కువ ఖర్చుతో పేద, మధ్య తరగతి కుటుంబాల ప్రజలు కు పెళ్ళిళ్ళు,ఇతర కార్యక్రమాలకు అందుబాటు లో వుండేది అని అన్నారు. కానీ టీటీడీ దేవస్థానం పరిధిలోకి వచ్చిన తర్వాత మండపాన్ని టీటీడీ అధికారుల నిర్లక్ష్యానికి శిథిలావస్థకు చేరింది అన్నారు. దేవస్థానానికి టీటీడీ నుండి నిధులు ఇతర ఇతర కార్యక్రమాలకు వస్తున్నాయని,ప్రతి ఏడాది తిరునాళ్ళ జరిగే సందర్భంలో టెండర్ ద్వారా డబ్బులు వస్తున్నాయి అని,టీటీడీ రుములు ద్వారా బాడుగలు వస్తున్నని ఇంత వచ్చే క్రమంలో కళ్యాణ మండపం కు ఎందుకు డబ్బులు ఖర్చు చేయడం లేదు అని ప్రశ్నించారు. దేవస్థానం కు వచ్చే డబ్బులు ఏమి అవుతున్నాయి,ఎక్కడికి వెళుతున్నాయి అని ప్రజలకుఅనుమానాలుకూడావస్తున్నాయ్ అన్నారు. అధికా రులు ఇప్పటికీ అయిన టీటీడీ వారు కళ్యాణ మండపాన్ని బాగు చేసి ప్రజలకు అందుబాటు లోకి తేవాలి అన్నారు. బయట మండ పాలలో లక్షలు రూపాయలు పెళ్ళిళ్ళు,ఇతర ఫంక్షన్ల జర్పులంటే ఇప్పటి ధరలకు పేద,మధ్య తరగతి ప్రజలు భయపడుతున్నారు అన్నారు. టీటీడీ కళ్యాణ మండపం కళావిహీనంగాఉన్నదాన్ని మళ్ళీ నాటి రోజుల లాగా కళావైభవంగాతీసుకురావాలనిటీటీడీ అధి కారులను కోరుతున్నాముఅన్నారు. సమావేశంలోసీపీఎంనా యకులుకొండయ్య,పల్లా. లక్ష్మినారాయణ పాల్గొన్నారు.

# 1న కడపలో ప్రజారక్షణ బేరి బహిరంగ సభను జయప్రదం చేయాలని కర్ర పత్రాలు విడుదల



**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** ప్రజాస్వామ్య పరిరక్షణ, అసమానతలు లేని అభివృద్ధి కోసం నవంబర్ 1న కడప పాత బస్టాండ్ వద్ద జరిగే ప్రజా రక్షణ భేరి బహిరంగ సభను జయప్రదం చేయాలని పట్టణంలోని మస్టర్డ్ పాయింట్ వద్ద ప్రజా రక్షణ బేరి కర్ర పత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు వినయ్ కుమార్ సిఐటియు పట్టణ కార్యదర్శి దాసరి.విజయ్ లు మాట్లాడుతూ రాష్ట్రాన్ని విడగొట్టి పదేళ్ళు పూర్తి కావస్తోందని ప్రత్యేక హోదా, పోలవరం ప్రాజెక్టు, కడప ఉక్కు ఫ్యాక్టరీ లాంటి విభజన హామీల్లో ఏ ఒక్కటీ అమలు కాలేదన్నారు. రాష్ట్ర ప్రజల్ని నిలువునా మోసం చేసిన బిజెపి అంతటితో ఆగకుండా రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికి గుండెకాయ....లాంటి విశాఖ ఉక్కును అమ్మడానికి తయారైందని. అన్నదమ్ముల్లా సమైక్యంగా మెలగవలసిన ప్రజల మధ్య బిజెపి విద్వేషాలు రాజేస్తోందని మైనారిటీలకు భద్రత లేకుండా పోతోందని కార్మికుల హక్కులను కాలరాసే లేబర్ కోడ్లను తెచ్చిందని ఆయన తెలిపారు. రాష్ట్రాల హక్కుల్ని హరిస్తూ ఏకపక్షంగా నిర్ణయాలను రుద్దుతోందని విద్య, వైద్యం, ప్రైవేటీకరించడం వలన సామాన్య, మధ్యతరగతి ప్రజానీకానికి భారంగా మారింది అన్నారు. ప్రభుత్వ రంగాన్ని, ప్రజల ఆస్తుల్ని అంబానీ, అదానీలకు దోచిపెడుతోందని తెలిపారు. దేశంలో నిరుద్యోగం రికార్డు స్థాయిలో పెరిగిపోయిందని రాష్ట్ర ముఖ్యమంత్రి కార్పొరేట్ సేవలో తరిస్తున్నారు. కృష్ణపట్నం, గంగవరం మేజర్ పోర్టులతో బాటు రాష్ట్ర ప్రజల సంపదను ఒక్కొక్కటిగా అదానికి నైవేద్యం పెడుతున్నారు. రాష్ట్రానికి ద్రోహం చేసి విభజన హామీలకు ఎసరు పెట్టినా కేంద్రాన్ని పల్లెత్తు మాట అనే ధైర్యం లేనప్పుడు 151 మంది ఎమ్మెల్యేలు ఉన్నా ప్రజలకు, రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదని తెలిపారు.రాజధాని నిర్మాణాన్ని పూర్తి చేయడం చేతకాక, వికేంద్రీకరణ పేరుతో మూడు రాజధానుల జపం చేస్తున్నారని తెలిపారు. కేంద్రం చెప్పిన విధంగా తలాడిస్తూ ప్రజలమీద మోయలేని భారాలను వడ్డిస్తున్నాడు. విద్యుత్ స్మార్ట్ మీటర్ల పేరుతో, మోటార్లకు మీటర్లు పేరుతో, ఆస్తిపన్ను నుంచి చెత్తపన్ను వరకు అనేక భారాలు మోపుతున్నారు. ప్రభుత్వ విద్యా విధానంతో ప్రభుత్వ పాఠశాలలు మూతబడుతున్నాయి. ప్రభుత్వ ఆస్పత్రులు నామమాత్రంగా తయారవడంతో కార్పొరేట్ ఆస్పత్రుల దోపిడికి సామాన్యులు బలైపోతున్నారు. లక్షలాది ప్రభుత్వోద్యోగులకు, ఉపాధ్యాయులకు పెన్షన్ విషయంలో ఇచ్చిన హామీని తుంగలో తొక్కి జి.పి.ఎస్ పేరుతో మోసం చేసింది. జగన్ ప్రభుత్వం, అంగన్వాడీలకు, ఆశాలకు, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్, మున్సిపల్ పారిశుద్ధ కార్మికులను, ఉద్యోగులకు చేసిన వాగ్దానాలన్నీ గాలికెగిరిపోయాయి. ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న టిడిపి రాష్ట్రానికి కేంద్రం చేస్తున్న అన్యాయాన్ని ప్రశ్నించకపోగా పార్లమెంట్లో బిజెపిని బలపరుస్తోంది. వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలోని పోర్టుల్ని ఆదానీ పరం చేసినా, విద్యుత్ చార్జీలను భారీగా వడ్డిస్తున్నా, ఉద్యోగుల పెన్షన్ల కి ఎసరు పెట్టినా, చంద్రబాబు నోరువిప్పడం లేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను, రాష్ట్రాన్ని పూర్తిగా గాలికొదిలేశాయి. ప్రమాదంలో పడిన మన రాష్ట్ర భవిష్యత్తును కాపాడుకోవాలన్నా, సామాన్య ప్రజలకు నిజమైన ఊరట లభించాలన్నా ప్రజలే ఐక్యంగా కదలాలి. అప్పుడే మన హక్కులను కాపాడుకోగలం. గతంలో చేసిన పోరాటాల ఫలితంగా అనేక ఫలితాలు సాధించాం. ఇప్పుడు మళ్ళీ అటువంటి మరొక మహోద్యమం కోసమే సి.పి.ఐ (ఎం) ప్రజారక్షణ భేరి మోగిస్తోందని తెలిపారు. రాష్ట్రంలో అసమానతలు లేని అభివృద్ధిని సాధిద్దాం!!అనే నినాదంతో నవంబర్ 1న జరిగే బహిరంగ సభకు సిపిఎం కేంద్ర కమిటీ నాయకులు, రాష్ట్ర నాయకులు హాజరవుతున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ అధ్యక్షుడు గోపాల దాస్. ఏసుదాసు ప్రసాద్ రెడ్డి దివాకర్ రవి, రాజు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కరువు మండలాలను ప్రకటించి సహాయక చర్యలు చేపట్టాలి




మాట్లాడుతున్న సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :**
కరువు మండలాలను ప్రకటించి సహాయక చర్యలు చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర అన్నారు సోమవారం ఆయన మాట్లాడుతూ ప్రాజెక్టుల్లో నీళ్లు ఉన్నా పంట కాలువలు పూర్తిగా కాక ఎండిపోతున్న పంటలునవంబర్ 5,6 తేదీల్లో సిపిఐ రాష్ట్ర బృందం జిల్లా పర్యటనగాలి చంద్ర సిపిఐ జిల్లా కార్యదర్శితగినంత వర్షపాతం నమోదు కాక మరో మారు కడప జిల్లా కరువు వాతన పడిందని తక్షణం ప్రభుత్వం కరువు సహాయక చర్యలు చేపట్టాలని నవంబర్ 5 6 తేదీల్లో సిపిఐ రాష్ట్ర బృందం జిల్లా పర్యటన జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నైరుతి రుతుపవనాలు కనికరించకపోవడంతో ఖరీఫ్ సీజర్ పూర్తిగా కొంటుపడిందని, రవి సీజన్లో అయినా తగినంత వర్షపాతం నమోదైతే సాగు చేసుకుందామన్న కడప జిల్లా రైతాంగం ఆశలు అడియాశలు అయ్యాయని, అరాకొరగా వేసిన పంటలు కూడా పూర్తిగా ఎండిపోయే దశలో ఉన్నాయని మరో మారు కడప జిల్లా రైతాంగం కరువు వాతన పడిందని తక్షణం స్పందించి సహాయం చేసే ఆదుకోవాలని వారి డిమాండ్ చేశారు. ప్రభుత్వము సావు చేసిన పంటల వివరాలను సేకరించాలని, దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం అందించాలని, వ్యవసాయ రుణాలు పూర్తిగా మాఫీ చేయాలని, వంటకాలవల పూర్తికి ప్రత్యేక నిధిని కేటాయించాలని, భూగర్భ జలాలు అడుగంటిన ప్రాంతాలలో ఇసుక క్వారీలను ఇసుక కార్యాలను పూర్తిగా రద్దు చేయాలని, పశువులకు దానా, అశుగ్రాస విత్తనాలు ఉచితంగా పంపిణీ చేయాలని, ఉపాధి హామీ పని దినాలు పెంచాలని, కరువు పీడిత గ్రామాల్లో ప్రత్యేక నిధులు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు.రాష్ట్రంలో కరువు మండలాలలో పరిశీలించేందుకు నవంబర్ 2 నుండి జరగబోవు సిపిఐ రాష్ట్ర బృందం కరువు పర్యటనలోభాగంగానవంబర్ 5,6 తేదీలలో జిల్లాలో జరుగు సిపిఐ కరువు బృందం పర్యటనకు సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి ఓబులేసు, పి హరినాథ్ రెడ్డి హాజరుకానున్నట్లు వారు తెలిపారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు యం.విసుబ్బారెడ్డి,సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి మిడుతూర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ ఎ.పి.జె అబ్దుల్ కలాం అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

– అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు ఎస్.సరోజనమ



**మదనపల్లె,మేజర్న్యూస్ :** సమాజంలోని ప్రతి రంగంలో నిత్యం అనేకమందినిస్వార్థమైనసేవలు అందిస్తూనే ఉన్నారు.అలాంటి వారిని గుర్తించి ఘనంగా సత్కరించు కోవాలని అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ సంస్థ,హైదరాబాదు ప్రధాన లక్ష్యమని సంస్థ ఫౌండర్, అధ్యక్షురాలు డాక్టర్ ఎస్.సరోజనమ్మ పేర్కొన్నారు.ఈ సందర్భంగా వివిధ రంగాలలో పేరు ప్రఖ్యాతులు గడిం చిన ప్రముఖుల పేర్లతో విశిష్టమైన వ్యక్తులను గుర్తించి ఘనంగా సత్కరించుకోవడమే సంస్థ యొక్క ఉద్దేశ్యమని స్పష్టంచేశారు.ఈనేపథ్యంలో భారత దేశ మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఎ.పి.జె. అబ్దుల్ కలామ్ 92వ జయంతిని పురస్కరించుకొని జీవన సాఫల్య అవార్డులను,సోషియల్ సర్వీస్, ఎన్.జి.ఓ, పారిశ్రామికవేత్తలసంఘ సం స్కర్తలు, నాటక రంగం, రచయి తలు,సీని ప్రముఖులు, టెక్నీషియన్లు, జానపద కళాకారులు, డాక్టర్లు, విద్య, వైద్య, న్యాయవాద,సాంస్కృతిక,ప్రైవేటు,ప్రభుత్వరంగంలో వున్న వారందరు ఈ అవార్డులకు అర్హులని పేర్కొన్నారు. వివిధ రంగాల్లో సేవలందించిన వారందరు అవార్డులకు గాను 10-11-2023లోపు తమ పూర్తి వివరాలతో దరఖాస్తులను 63029 08528,97053 13061కు అనే మొబైల్ నెంబర్లకు వాట్సప్ ద్వారా పంపవలసినదిగా ఆమె ఒక ప్రకటనలో కోరారు.అవార్డులకు ఎంపికైనవారికి ఆఫీసర్స్ క్లబ్,ఎస్.వి.జూనియర్ కాలేజి గేటు దగ్గర,తిరుపతి నందు 15-11-2023వ తేదీ ఉదయం 11 గంటల నుండి అవార్డులు ప్రదానం చేయబడునని ఆమె వెల్లడించారు.

# నూతన టెక్స్టైల్ ప్రారంభించిన వైయస్ మనోహర్ రెడ్డి



**పులివెందుల మేజర్ న్యూస్ :** పులివెందుల పట్టణ పరిధిలోని నూతన ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేసిన నూతన టెక్స్టైల్స్ను పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి,చైర్మన్ వరప్రసాద్ ఏపీ సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డి చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వైయస్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు మన్నికైన వస్త్రాలను వ్యాపార వ్యవహారాలు నిర్వహించి ప్రజల మన్ననలు పొంది వ్యాపారం అభివృద్ధి చేసుకోవాలని టెక్స్టైల్ యజమానికి సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఏపిసిఏఆర్ఎల్ సిఈఓ రమణ రెడ్డి వారి సతీమణి శ్రీమతి మాధవి లత రెడ్డి , టెక్స్టైల్ పూర్ణశంకర్ తదితరులు పాల్గొన్నారు

# సిపిఎం ప్రజారక్షణ భేరీ బహిరంగ సభను జయప్రదం చేయండి

సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.శివకుమార్



**మైదుకూరు మేజర్న్యూస్ :** రాష్ట్రంలో ప్రజాస్వామ్య పరిరక్షణ అసమానతలు లేని అభివృద్ధి జరగాలంటూ సీపీఎం ఆధ్వర్యంలో సాయంత్రం 6 గంటలకు మైదుకూరులో జరగనున్న బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి,శివకుమార్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు, సోమవారం స్థానిక మైదుకూరు పట్టణంలోని సుందరయ్య భవన్ నందు సిపిఎం మండల కార్యదర్శి షరీఫ్ తో కలిసి వారు మాట్లాడుతూ, రాష్ట్రంలో అసమానతలు లేని అభివృద్ధి జరగాలంటూ అభివృద్ధికి ఆటంకంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్న నేపద్యంలో సిపిఎం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా30వ తేదీ నుంచి మూడు బస్సు జాతాలు ప్రారంభమయ్యాయని, కర్నూలు జిల్లానుండి ప్రారంభమైన బస్సు జాత 31,వ తేదీ సాయంత్రం 6 గంటలకు మైదుకూరు పట్టణం చేరుకుంటుందని ఈసందర్భంగ మైదుకూరు టౌన్ బద్వేల్ రోడ్డులోని శ్రీవినాయక క్లాత్ మార్కెట్ దగ్గర బహిరంగ సభను ఏర్పాటు చేయుచున్నామని ఈ బహిరంగ సభకు సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే ఎంఏ గఫూర్ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ప్రభాకర్ రెడ్డి రాంభూపాల్ సిపిఎం జిల్లా కార్యదర్శి జి,చంద్రశేఖర్, హాజరుకానున్నారని ప్రజలందరూ బహిరంగ సభలో పాల్గొని బహిరంగ సభను జయప్రదం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు,ఈ సమావేశంలో సిపిఎం నాయకులు గురయ్య, రవి, పోలయ్య, బాలరాజు, రాయప్ప, తదితరులు పాల్గొన్నారు.

# వేడుకగా పుట్టిన రోజు సంబరాలు

– స్థానిక మెయిన్ బజార్ జెండాచెట్టు వద్ద కేక్ కటింగ్..



**వేంపల్లె మేజర్న్యూస్:** జగనన్న సచివాలయాల కన్వీనర్ ఆర్.శ్రీనివాసులు(సర్పంచ్) పుట్టిన రోజును ఒక వేడుక సంబరాలుగా జరుపుకున్నారు. సోమవారం స్థానిక మెయిన్ బజార్ లోని జెండాచెట్టు వద్ద సచివాలయ కన్వీనర్ ఆదినారాయణ ఆధ్వర్యంలో వైకాపా రాష్ట్ర కార్యదర్శి రాచినేని వేణు గోపాల్ కేక్ కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం ఒకరినొకరు తినుపించుకుని ఆర్.శ్రీనివాసులు(సర్పంచ్)కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కటిక చంద్రశేఖర్, వార్డు సభ్యులు వెంకటేష్, బికారి, బండల షుకూర్, కార్యకర్తలు నాగార్జున, అంజి,లోకేష్, ఎస్సీ సెల్ కన్వీనర్ జయరాములు తదితరులు పాల్గొన్నారు.

# మాధవి లత వర్ధంతి సందర్భంగా వృద్ధులకు అన్నదానం

**లింగాల మేజర్న్యూస్ :** లింగాలమండలంలోని లింగాలగ్రామానికిచెందిన అలవలపాటీ మాధవిలత 14 వర్ధంతి సందర్భంగా సోమవారం ఇప్పట్ల వద్ద ఉన్న లీలావతి చారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమంలో మాధవి లత తల్లిదండ్రుల అలవలపాటీ అనంతమ్మ ,పాపిరెడ్డి ఆధ్వర్యంలో మాధవిలత కుమార్తెలు సుష్మా రెడ్డి ,హారిక రెడ్డిలు వృద్ధులకు అన్నదానం చేశారు .ఈ అన్నదాన కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# అన్న క్యాంటీన్ 100 రోజుల సందర్భంగా 3వ మొబైల్ వ్యాన్ ప్రారంభం



**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్** : స్థానిక పట్టణంలో అన్న క్యాంటీన్ 100 రోజులు పూర్తి చేసుకోవడం ఆనందకరమని, ప్రజల ఆదరాభిమానాల వల్లనే ఈ కార్యక్రమం దిగ్విజయంగా జరుగుతున్నదని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు సీఎం సురేష్ నాయుడు అన్నారు. సోమవారం స్థానిక కొర్రపాడు రోడ్డు లోని అన్న క్యాంటీన్ లో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ టిడిపి జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు ప్రొద్దుటూరు పట్టణంలో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేసి, 100 రోజుల పాటు ప్రజల ఆకలి తీర్చడం ఆనందంగా ఉందని, ప్రస్తుతం క్యాంటీన్, 2 మొబైల్ క్యాంటీన్ ల ద్వారా ప్రతి రోజు (ఆదివారం మినహా) దాదాపు 4000 మంది ఆహారం స్వీకరిస్తున్నారని, ప్రస్తుతం మరో మొబైల్ క్యాంటీన్ ప్రారంభించామని, మరో 1000 మందికి కూడా ఆహారం అందిస్తామని వివరించారు. ఎన్నికల కోడ్ వచ్చిన తరువాత అనుమతి లభిస్తే క్యాంటీన్ కొనసాగిస్తామన్నారు.

**ఎఫ్ఐఆర్‌లో ప్రవీణ్ పేరు చేర్చడం దారుణం :** గత 2 రోజుల క్రితం స్థానిక గాంధీ రోడ్డులో టిడిపి కార్యకర్త భరత్ రెడ్డి, వైసీపీ కార్యకర్త బెనర్జీ మధ్య వాగ్వాదం, ఘర్షణ చోటు చేసుకోవడంతో భరత్ క్షణికావేశంలో బెనర్జీ పై దాడి చేశాడని, ఇది కేవలం హఠాత్పరిణామమే కానీ ఇందులో ఎవరి ప్రోద్బలం కానీ, ముందస్తు ఆలోచన కానీ లేదని సురేష్ నాయుడు, నల్లబోతుల నాగరాజు తదితర నాయకులు వివరించారు. కానీ ఈ కేసులో పోలీసులు ప్రొద్దుటూరు టిడిపి ఇంచార్జ్ ప్రవీణ్ కుమార్ రెడ్డి పేరు చేర్చడం హేయనీయమన్నారు. బెనర్జీ స్వయంగా టిడిపి నాయకులు, బిసి నేత నందం సుబ్బయ్య హత్య కేసులో ముద్దాయని, అతను ప్రవీణ్, భరత్, మరికొందరు టిడిపి నాయకులను కూడా ఫోన్ ద్వారా బెదిరించే వాడని, కానీ అధికార పార్టీ వ్యక్తి అని పోలీసులు అతనిపై కేసు నమోదు చేయలేదని వివరించారు. కానీ ఈ ఘర్షణ విషయంలో ప్రవీణ్ పాత్ర లేకున్న అకారణంగా ఆయన పేరు ఎఫ్ఐఆర్ లో చేర్చడం సరి కాదన్నారు. పోలీసులు, ఎస్పీ నిష్పక్షపాతంగా వ్యవహరించి కేసు విచారణ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలోటిడిపి నాయకులు ముక్తియార్, ఈవి సుధాకర్ రెడ్డి, బసిరెడ్డి రాజేశ్వర రెడ్డి, మెట్టుపల్లె ప్రభాకర్‌రెడ్డి,బొర్రారామాంజనేయులు పాల్గొన్నారు.

# శివోహం ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం



**ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ :** స్థానిక అగస్త్యేశ్వం స్వామి ఆలయంలో శివోహం అన్నప్రసాద సేవా సంఘం ఆధ్వర్యంలో సోమవారం రెడ్డి సేవా సంఘం సహకారంతో అన్నదానం నిర్వహిస్తున్నామని శివోహం అన్నప్రసాద సేవా సంఘం అధ్యక్షుడు, రెడ్డి సేవా సంఘం పట్టణ ఉపాధ్యక్షులు శెట్టిపల్లె రాం ప్రసాద్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో దాదాపు 400 మంది పాల్గొని అన్నప్రసాదం స్వీకరించారని, ప్రజలు సోమవారం అంటే శివోహం వారంగా మార్చిఅద్భుతంగాస్పందించడం ఆనందకరమన్నారు.

# ఇండియా మొబైల్ కాంగ్రెస్‌లో మిట్స్ విద్యార్థుల ప్రతిభ



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** దేశ రాజధాని న్యూఢిల్లీలో జరిగిన ఇండియా మొబైల్ కాంగ్రెస్ (ఐఎంసీ) నందు అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణం సమీపంలో గల మిట్స్ కలశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగములో చివరి సంవత్సరము బి.టెక్ చదువుతున్న కె.సఫియా, ఎ.కృష్ణ,పి.శివ సాయి,ఎన్.యసస్వి మరియు టి.శ్రీజ అను విద్యార్థులు అగ్రికల్చర్ విభాగంలో జాతీయ స్థాయిలో ద్వితీయ బహుమతి లభించిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ ఇండియా మొబైల్ కాంగ్రెస్ (ఐఎంసీ) అనేది ఆసియాలో అతిపెద్ద టెలికాం, మీడియా టెక్నాలజీ ఫోరమ్ అని,దీనిని డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్ (డాట్) సెల్యులార్ ఆపరేటర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (సీఓఏఐ) సంయుక్తంగా నిర్వహించాయన్నారు. ఇందులో జాతీయ స్థాయిలో విద్యార్థులు కమ్యూనికేషన్ రంగంలో వారు నూతనంగా కనుగొన్న టెక్నాలజీలను ఇందులో ప్రదర్శితారని, అందులో విద్యార్థులు అగ్రికల్చర్ (వ్యవసాయ) విభాగంలో రెండవ బహుమతి లభించిందన్నారు. విద్యార్థులు తయారుచేసిన బౌడరీ ఫైండింగ్ స్టిక్క అను యాపును ఇందులో ప్రదర్శించి ఈ బహుమతి పొందినట్లు ఆయన అన్నారు.ఇండియా మొబైల్ కాంగ్రెస్ ఆసియాలోనే అతిపెద్ద టెక్నాలజీ ఈవెంట్,టెక్నాలజీ రంగంలో భారతదేశంలోనే అతిపెద్ద నెట్‌వర్కింగ్ ఈవెంట్ విప్లవాత్మక ఆవిష్కరణల ప్రదర్శన ద్వారా,భారత దేశాన్ని వెలుగులోకి తీసుకురావడం ముఖ్య ఉద్దేశంగా న్యూఢిల్లీలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం, విద్యార్థులు అందులో పాల్గొని ప్రతిభకనపరచడం గర్వించదగ్గ విషయమని ఈ విద్యార్థులను కళాశాల కరెస్పాండంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, విభాగాధిపతి డాక్టర్ శ్రీదేవి,అధ్యాపకులు మరియు విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

# ఆకాశాన్నంటుతున్న నిత్యావసర ధరలు తగ్గించాలి

టిడిపి ప్రభుత్వంలోనే ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు లభ్యం - టిడిపి ఇన్చార్జ్ భూపేష్ రెడ్డి





బాబుతో నేను భవిష్యత్తుకుని కరపత్రాలు ఆవిష్కరిస్తున్న దృశ్యం , భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాల గురించి వివరిస్తున్న భూపేష్ రెడ్డి

**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** వైయస్సార్ పార్టీ ప్రభుత్వంలో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చాక పేద మధ్యతరగతి ప్రజలపై నిత్యావసరసరుకుల ధరలు ఆకాశాన్నంటే విధంగా ఉన్నాయని దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని జమ్మల మడుగు టిడిపి ఇన్చార్జ్ భూపెష్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని సాయిరాం థియేటర్ వెనుక వీధి, ఎంపీడీఓ ఆఫీస్ వీధి, బి ఆర్ రామయ్య వీదులలో బాబుతో నేను భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి ఇన్చార్జ్ భూపేష్ రెడ్డి ప్రతి ఇంటికి తిరుగుతూ ప్రజల సమస్యలుతెలుసుకున్నారు.ఎంపీడీవో ఆఫీస్ వీధి లోని మహిళలు పైపుల ద్వారా వచ్చే త్రాగునీరు కలుషితం అవుతుందని దీంతో తాము తరచూ రోగాల బారిన పడుతున్నామని చెప్పారు. సమస్య విన్న వెంటనే ఆ మహిళల సమక్షంలోనే మునిసిపాలిటీ డీఈకి ఫోన్ చేసి వివరణ అడగగా ఆయన సమస్య త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో అక్కడున్న మహిళలు భూపేష్ రెడ్డి స్పందించిన తీరుకు సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం భూపేష్ రెడ్డి మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి పేద,మధ్య తరగతి ప్రజలను కరెంటు చార్జీలు, బస్సు చార్జీలు పెంచి నడ్డి విరుస్తుందన్నారు. భవిష్యత్తు గ్యారెంటీ కర పత్రాలను పంచుతూ తెలుగు దేశం పార్టీ అధికారంలోకివస్తేనేపేదవారినిసంపన్నులు చేయడమేతమముఖ్యఉద్దేశంఅన్నారు. వర్షాలు పడకరైతులు తీవ్రఇబ్బందులుపడుతున్నారని, నియోజకవర్గంలోని మండలాలు కరువు మండలాలుగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలోరాష్ట్రకార్యదర్శిరమణారెడ్డి బాల పుల్లారెడ్డిగట్టుపుల్లయ్యజీకేగైబుమహేంద్ర రామ్మోహన్ రెడ్డి ఎమ్మెమ్ భాష వెంకట్రెడ్డి హనుమంత రెడ్డి చిన్న పుల్లారెడ్డి మునేష్ జగదీష్ ఘోస్ట్‌వేర్ తెలుగు దేశంనాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోండి

ఎస్సై కొండారెడ్డి



**రామాపురం మేజర్‌న్యూస్ :** ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి తన విలువైన ప్రాణాలను కాపాడుకోవాలని ఎస్ఐ కొండారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం మండలంలోని కొండ వాండ్ల పల్లి టోల్ గేట్ వద్ద వాహనాల తనిఖీ నిర్వహించి వాహనదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రామాపురం మండలం ఎక్కువ భాగం జాతీయ రహదారులో ఉండడంతో అధిక సంఖ్యలో వాహనాలు రద్దీ ఎక్కువగా ఉంటుందని ద్విచక్ర వాహనదారులు పరిమిత వేగంతో వాహనాలు నడపాలని ద్విచక్ర వాహనం నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని ఆయన ద్విచక్ర వాహనదాలను కోరారు. ప్రమాదాలు జరిగినా ఎక్కువ మంది ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ లేకుండా తన విలువైన ప్రాణాలు ఎంతోమంది కోల్పోయారని అలాంటి పరిస్థితి తలెత్తకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి వాహనాన్ని నడపాలని ఆయన కోరారు. అంతేకాకుండా వాహనదారులు మద్యం మత్తు పదార్థాలు సేవించి వాహనాన్ని నడపరాదని వాహనానికి సంబంధించిన ఆర్ సి లైసెన్సు ఇన్సూరెన్స్ తప్పనిసరిగా ఉండాలని వాహనదారులను తెలిపారు. సీట్ బెల్ట్ కూడా తప్పక ధరించాలని ఆటోలు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోకూడదని ప్రతి ఒక్కరు జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణకు సహకరించాలని ఆయన హెచ్చరించారు. ప్రమాదాలు జరిగిన స్థలాలు వాటి ఫోటోలను ప్రజలకు చూపించారు.

# సకాలంలో అర్జీదారుల సమస్యలను పరిష్కరించండి

-ప్రత్యేకాధికారి ఓబులేసు నందన్

**దువ్వూరు, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారార్థం ఏర్పాటు చేసిన "స్పందన" కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీదారుల సమస్యలను సకాలంలో పరిష్కరించాలని మండలంలోని అన్ని శాఖల అధికారులకు మండల ప్రత్యేకాధికారి ఓబులేసు నందన్ పేర్కొన్నారు. .సోమవారం స్పందన కార్యక్రమం నందు ప్రజా ఫిర్యాదుల స్వీకరణ "స్పందన" కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల ప్రత్యేక అధికారి ఓబులేసు నందన్, ముండ తహసిల్దార్ రమాకుమారి, మండల అభివృద్ధి అధికారి అన్నపురెడ్డి జగదీశ్వర్ రెడ్డి హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈసందర్భంగావారుమాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు, క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువు లోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. అలాగే మండలంలోని జగనన్న కాలనీలలోపక్కాగృహాలనుపూర్తిచేయించాలనిసచివాల ఇంజనీర్ అసిస్టెంట్లకు సూచించారు. మండలంలోని గర్భవతులకు గుర్తించి కష్టతరమైన వారిని గుర్తించి అధికారులకు తెలియజేయాలని సచివాలయ మహిళా పోలీసులకు సూచించారు. కార్యక్రమంలో మండలంలోని సచివాలయ ఇంజనీర్ అసిస్టెంట్లు, సచివాలయం మహిళా పోలీసులు .పాల్గొన్నారు.

# రక్త పరీక్ష కేంద్రం తనిఖీ...



**ములకలచెరువు, మేజర్ న్యూస్ :** ములకలచెరువు మండలంలోని స్థానిక ప్రభుత్వాసుపత్రిలో సోమవారం మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసులు రక్త పరీక్ష కేంద్రంలోని ఎం2.ప్యాసివ్ రిజిస్టర్, ఎం3.ఆక్టివ్ రిజిస్టర్, ల్యాబ్ రిజిస్టర్ లు, స్టాక్ రిజిస్టర్ తనిఖీ చేశారు. అనంతరం ఏఏ గ్రామాలలో ఎక్కువ జ్వరాలు ప్రబులుతున్నాయి సిబ్బందితో విచారించారు. ఏఎన్ఎం అంచనా ప్రకారము రక్తపు నమూనాలు తీయాలని తెలిపారు. ఏఎన్ఎంలు గ్రామాలలో వెళ్లి ప్రతి రోజు జ్వరాల బారిన పడిన వారిని గుర్తించి వారికి నమూనాలను సేకరించి ప్రతిరోజు ఎప్పటికప్పుడు రక్త పరీక్ష కేంద్రంలో అందజేయాలని తెలిపారు. కార్యక్రమంలోల్యాబ్‌టెక్నీషియన్‌ప్రసాద్, ఏఎన్ఎంలు సిబ్బంది పాల్గొన్నారు.